జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# బాబు ష్యూరిటీ.. జాబు గ్యారెంటీ

- మెగా డీఎస్సీ సూపర్‌హిట్ చేసి చూపించాం
- ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుంది
- నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలి
- అవినీతి లేకుండా.. పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టి టీచర్ల నియామకం చేపట్టాం
- ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది... మంచి చేయరు.. మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేరు
- ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చు



**అమరావతి**

మెగా డీఎస్సీ సాధ్యమా అన్నారు.. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేసి చూపించామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని.. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టానని గుర్తు చేశారు. టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న అందరిని అభినందించారు. అవినీతి లేకుండా.. పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టి టీచర్ల నియామకం చేపట్టామని వెల్లడించారు. బాబు ష్యూరిటీ.. జాబు గ్యారెంటీ అని చెప్పాను.. దాన్ని నిజం చేస్తున్నానన్నారు. రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నామని 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని తెలిపారు. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీ పెట్టి 1,96,619 - మిగతా3లో



## టీడీపీ, బీజేపీలకు బిగ్ షాక్..

# వైఎస్సార్‌సీపీలోకి కీలక నేతలు

**తాడేపల్లి**

ఏపీలో అధికార కూటమి పార్టీకి బిగ్ షాక్ తగిలింది. పలువురు బీజేపీ, టీడీపీ కీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో వారి పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి పలువురు నేతలు వచ్చారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు బీజేపీకి చెందిన మురహరిరెడ్డి, కిరణ్ కుమార్.. టీడీపీకి చెందిన మధు, మల్లికార్జున్ వారి పార్టీలను వీడి.. వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్ జగన్ వారికి పార్టీ కండువా కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కర్నూలు జిల్లాలో కీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరడంతో కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగలినట్టు అయ్యింది. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో పీజీ రాంపుల్లయ్య యాదవ్ (కర్నూలు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి), మోనికా రెడ్డి (51 డివిజన్ టీడీపీ కార్పొరేటర్), నరసింహులు - మిగతా3లో




ఆ మూడు రాష్ట్రాలపై

## బీజేపీ నజర్..

- నూతన నియామకాలతో ఎన్నికల వ్యూహం
- భాజపా ఇన్‌ఛార్జిల నియామకం
- పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వచ్చే ఏడాది మార్చి- ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశాలు



## వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్..!

- అక్టోబర్ 15న దూసుకెళ్లనున్న ల్గర్‌ రైలు..!
- దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళ్లు దూసుకెళ్తున్నాయి.
- ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది
- స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయి



# దోపిడీని అరికట్టామనే కాంగ్రెస్‌కు కోపం

- పౌరులను దోపిడీ చేయడంలో కాంగ్రెస్ బిజీగా ఉండేది
- వారు దేశ ప్రజలను దోచుకున్నారు
- నాటి రోజుల్లో పన్నులు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది
- మా ప్రభుత్వం వచ్చి, కాంగ్రెస్ దోపిడీని అడ్డుకుంది
- దేశాన్ని పన్నులు, టోల్ సంకెళ్ల నుండి విముక్తి చేశాం
- ఇప్పుడు, నవరాత్రి తొలి రోజున జీఎస్టీ సంస్కరణలు అమలయ్యాయి

# తప్పు చేయను.. తప్పు చేస్తే వదలను

- "గత ప్రభుత్వ హయాంలో నాపై 17 కేసులు పెట్టారు
- నాపై ఎందుకు కేసులు పెట్టారని అడిగితే సమాధానం ఉండదు
- కేసు వివరాలు వాట్సప్‌లో పంపిస్తామనడం అరాచకాలకు పరాకాష్ట
- రాజధాని మహిళా రైతుల ఇళ్ల బాత్రూమ్‌లపై డ్రోన్‌లు ఎగురవేశారు
- న్యాయస్థానం-దేవస్థానం కార్యక్రమం చేపడితే ఎక్కడికక్కడ అడ్డుకున్నారు



**అమరావతి**

గత ప్రభుత్వ హయాంలో అందరూ బాధితులేనని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో తనపై ఎప్పుడూ ఎవరూ కేసులు పెట్టలేదని, ఏ తప్పూ చేయను కాబట్టే కేసులు పెట్టేందుకు భయపడతారని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ తప్పు చేయనని, న్యాయబద్ధంగా సరిగ్గా ఉంటానని చెప్పారు. ఎవరైనా తప్పులు చేస్తే మాత్రం వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తామన్నారు. " గత ప్రభుత్వ హయాంలో నాపై 17 కేసులు పెట్టారు. నాపై ఎందుకు కేసులు పెట్టారని అడిగితే సమాధానం ఉండదు. కేసు వివరాలు వాట్సప్‌లో పంపిస్తామనడం అరాచకాలకు పరాకాష్ట. లోకేశ్, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్‌రెడ్డి, ధూళిపాళ్లపై కేసులు పెట్టారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై 66 కేసులు పెట్టారు. తెదేపా కార్యకర్తలపై 2500కుపైగా కేసులు పెట్టారు. పులివర్తి నానిపై 31, చింతమనేని ప్రభాకర్‌పై 40కి పైగా కేసులు పెట్టారు. ఎవరితోనూ పరుషంగా మాట్లాడని నిమ్మల రామానాయుడుపై 20 కేసులు, దేవినేని ఉమపై 27, ఆంజనేయులుపై 16, అయ్యన్నపై 14, బీటెక్ రవిపై 14, కూన రవికుమార్‌పై 15, కాల్వ శ్రీనివాసులపై 14 కేసులు పెట్టారు. రఘురామ కృష్ణరాజును - మిగతా3లో



## హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనం

- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ
- 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది
- దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం మద్దతు ఇస్తుంది
- 2020 నాటికి 10శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం
- తాము ఐదునెలల ముందుగానే లక్ష్యాన్ని సాధించాం

# దసరా తర్వాత ఫీల్డ్‌లోకి...

- దసరాకు ముందు కీలక నిర్ణయం తీసుకునే అవకాశం
- పార్టీ వర్గాలు జగన్ తీసుకునే నిర్ణయంపై ఆసక్తిగానూ, ఉత్కంఠగానూ ఎదురు చూస్తున్నారు
- వైఎస్ జగన్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జ[ప్రారంభం కావడంతో ఈ సమావేశంలో కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశముంది
- గత పదిహేను నెలల నుంచి కూటమి ప్రభుత్వం వైఫల్యం, సూపర్ సిక్స్ హామీల అమలులో లొసుగులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిసింది

**విజయవాడ**

సీపీ అధినేత వైఎస్ జగన్ దసరాకు ముందు కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తుంది. ఈ మేరకు పార్టీ వర్గాలు జగన్ తీసుకునే నిర్ణయంపై ఆసక్తిగానూ, ఉత్కంఠగానూ ఎదురు చూస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం నిర్వహించింది. వైఎస్ జగన్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జ[ప్రారంభం కావడంతో ఈ సమావేశంలో కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశముంది. గత పదిహేను నెలల నుంచి కూటమి ప్రభుత్వం వైఫల్యం, సూపర్ సిక్స్ హామీల అమలులో లొసుగులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ వంటి - మిగతా3లో



# దోపిడీని అరికట్టామనే కాంగ్రెస్‌కు కోపం

**బన్స్వారా:** '11 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో పరిస్థితులు ఎలా ఉండేవో మీకు తెలుసు. పౌరులను దోపిడీ చేయడంలో కాంగ్రెస్ బిజీగా ఉండేది. వారు దేశ ప్రజలను దోచుకున్నారు. నాటి రోజుల్లో పన్నులు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది. మా ప్రభుత్వం వచ్చి, కాంగ్రెస్ దోపిడీని అడ్డుకుంది. వారి కోపానికి కారణం కూడా ఇదే. 2017లో మేము జీఎస్‌టీని తీసుకువచ్చాం. దేశాన్ని పన్నులు, టోల్ సంకెళ్ల నుండి విముక్తి చేశాం. ఇప్పుడు, నవరాత్రి తొలి రోజున జీఎస్‌టీ సంస్కరణలు అమలయ్యాయి. దేశం 'జీఎస్‌టీ బచత్ ఉత్సవ్' జరుపుకుంటోంది' అని ప్రధాని మోదీ రాజస్థాన్‌లోని బన్స్వారాలో జరిగిన బహిరంగ ర్యాలీలో పేర్కొన్నారు. గురువారం రాజస్థాన్‌లో పర్యటించిన ప్రధానిమోదీ రూ.1,22,100 విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. బన్స్వారాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'విద్యుత్ ప్రాముఖ్యతను కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదు. 2014లో నాకు సేవ చేసే అవకాశం వచ్చినప్పుడు, దేశంలో 2.5 కోట్ల ఇళ్లకు విద్యుత్



కనెక్షన్ లేదు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా, 18 వేల గ్రామాలలో ఇప్పటికీ విద్యుత్ కనెక్షన్లు లేవు. ప్రధాన నగరాలు గంటల తరబడి విద్యుత్ కోతలను ఎదుర్కొన్నాయి. గ్రామాల్లో 4-5 గంటల విద్యుత్ సరఫరాతో రోజు గడిచేది. 2014లో మా ప్రభుత్వం ఈ పరిస్థితిని మార్చాలని నిర్ణయించుకుంది. భారతదేశంలోని ప్రతి గ్రామానికి విద్యుత్ అందించాం. మేము 2.5 కోట్ల ఇళ్లకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. నవరాత్రులలోని 4వ రోజున మాతా త్రిపుర సుందరి భూమి అయిన బన్స్వరానికి వచ్చే అవకాశం లభించింది. అమ్మవారికి హృదయపూర్వకంగా నమస్కరిస్తున్నాను' అని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం గ్రేటర్ నోయిడాలో ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన-2025ను ప్రారంభించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో జరిగే ఈ మెగా ఈవెంట్ సెప్టెంబర్ 25 నుండి 29 వరకు జరగనుంది. దీనిలో ఉత్తరప్రదేశ్ పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక, ఆవిష్కరణలు ప్రదర్శితం కానున్నాయి. అనంతరం ప్రధాని మోదీ రాజస్థాన్‌ను సందర్శించి, బన్స్వారాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. పీఎం కుసుమ్ లబ్ధిదారులతో కూడా ఆయన సంభాషించారు. రూ.42,000 కోట్ల విలువైన అణుశక్తి విద్యుత్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. ఇది దేశంలోని భారీ అణు విద్యుత్ కేంద్రాలలో ఒకటిగా నలిచిపోనుంది.

# వందే భారత్ రైళ్లు వచ్చేస్తున్నాయ్!

భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఈ రైళు దూసుకెళ్తున్నాయి. ప్రయాణికుల నుంచి సెమీ హైస్పీడ్ రైళ్లకు ఆదరణ లభిస్తున్నది. ఈ నేపథ్యంలో భారతీయ రైల్వేశాఖ సరికొత్తగా అంతర్జాతీయ సదుపాయాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్ రైళ్లను ప్రవేశపెట్టబోతున్నది. ఈ రైలు ట్రయల్ రన్‌ను సైతం వివిధ మార్గాల్లో విజయవంతంగా నిర్వహించింది. తాజాగా వందే భారత్ స్లీపర్ వెర్షన్‌పై కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక అప్‌డేట్ అందించారు. స్లీపర్ రైళ్ల కార్యకలాపాలు అక్టోబర్ 15 తర్వాత ప్రారంభమవుతాయని తెలిపారు. రెండు రేక్ డిలివరీల కోసం భారత రైల్వేలు నిరీక్షిస్తున్నాయని.. ఈ క్రమంలో ప్రారంభోత్సవంలో కాస్త ఆలస్యం జరుగుతోందన్నారు. ఒకేసారి రెండు స్లీపర్ రైళ్లను ప్రారంభించాలని భావిస్తున్నామన్నారు. అవి రోజువారీ సేవల కోసం ఉద్దేశించినవని.. రెండు రేక్‌లు సిద్ధంగా ఉండాలన్నారు. రెండో రైలు అక్టోబర్ 15 నాటికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలు, మెరుగైన భద్రత, ప్రయాణికులకు అనుకూలమైన సౌకర్యాలతో వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను రైల్వేశాఖ తీసుకువస్తున్నది. తొలి రైలు ఢిల్లీ-పాట్నా మధ్య రాకపోకలు సాగించనున్నది. ప్రస్తుతం రెండు ప్రాంతాల మధ్య ప్రయాణానికి 12నుంచి17 గంటల పడుతుందని.. స్లీపర్ వెర్షన్ అందుబాటులోకి వస్తే 11 గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రోటోటైప్ వందే భారత్ స్లీపర్ రైలు 800 నుంచి 1200 కిలోమీటర్ల సుదూర ప్రాంతాలకు రాత్రిపూట ప్రయాణాల కోసం రైల్వేశాఖ తీర్చిదిద్దింది. ఇందులో 16 నుంచి 20 కోచ్‌లు ఉండనున్నాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు రెండు జనరల్ ఫస్ట్ ఏసీ, సెకండ్, థర్డ్ కాకుండా, రెండు సీటింగ్ కం లగేజీ కోచ్‌లు సైతం ఉంటాయి. రైలులో దాదాపు 820 నుంచి



1200 మంది వరకు ప్రయాణం చేయొచ్చు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుంది. భద్రతతో పాటు, స్లీపర్ వెర్షన్‌లో యూఎస్‌బీ ఛార్జింగ్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, విజువల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మాడ్యులర్ ప్యాంట్రీలు, దివ్యాంగ ప్రయాణికుల కోసం ప్రత్యేక బెర్త్‌లు, టాయిలెట్స్ తదితర ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి ఏసీ కోచ్‌లో వేడినీటితో కూడిన షవర్లు సైతం ఉంటాయి. సుదీర్ఘ ప్రయాణాల్లో ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరుచనున్నాయి. మధ్యతరగతి కోసం ఉద్దేశించిన రైలని.. ఛార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని గతంలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైళ్లు సౌకర్యవంతమైన, సరసమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే రైల్వేశాఖ లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వివరించారు. అయితే, వందే భారత్ స్లీపర్ రైలును దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య నడిపేందుకు రైల్వేలు ప్రయత్నాలు చేస్తున్నాయి. న్యూఢిల్లీ-సికింద్రాబాద్, న్యూఢిల్లీ-హౌరా, ఢిల్లీ-పుణే, ముంబయి-ఢిల్లీ నగరాలను కలుపుతూ రైలు నడుపనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా పట్నా-ఢిల్లీ మధ్య స్లీపర్ రైలును ప్రారంభించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేసింది.

# తేజస్ మార్క్-2కు అమెరికా ఇంజిన్లు లేనట్లేనా?

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన ఫైటర్ జెట్ తేజస్ మార్క్-2కు అమెరికా తయారీ జీఈ ఎఫ్-414 ఇంజిన్లను అమర్చకపోవచ్చన్న ప్రచారం జోరందుకొంది. అగ్రరాజ్యం నుంచి సరఫరాలు మందగించిన నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ ఎస్‌ఏతో కలిసి భారత్‌లో ఇంజిన్‌ను అభివృద్ధి చేయడంపై చర్చలు జోరందుకొన్నట్లు బ్లూమ్‌బెర్గ్ కథనంలో పేర్కొంది. అయితే భారత్ ఆ కంపెనీ నుంచి ఇంజిన్లను నేరుగా కొనుగోలు చేస్తుందా..? లేదా సంయుక్తంగా అభివృద్ధి చేస్తుందా అనే దానిపై స్పష్టత రాలేదని భారత్‌కు చెందిన అధికారులు వెల్లడించినట్లు సదరు పత్రిక పేర్కొంది. భారత్‌కు చెందిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్‌కు ఆధునిక వెర్షన్ మార్క్-2. వాస్తవానికి ఫైటర్ జెట్‌కు ఇంజిన్ కోసం బైడెన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగింది. దీని ప్రకారం జీఈ-414 రకం ఇంజిన్లను భారత్‌లోనే సంయుక్తంగా తయారు చేసేలా సంతకాలు జరిగాయి. కానీ, ఇటీవల ఇరు దేశాల మధ్య అభిప్రాయ భేదాలు తీవ్రం అయ్యాయి. దీంతో ఇంజిన్ల తయారీపై చర్చలు మందగించాయి. వాయుసేనలో రిటైర్మెంట్‌కు దగ్గరపడిన జాగ్వర్, మిరాజ్-2000 ఫైటర్‌జెట్లను 200 తేజస్‌లతో భర్తీ చేయాలన్నది ప్రణాళిక. పాక్‌తో సైనిక ఘర్షణ తర్వాత వేగంగా తన రక్షణ సామర్థ్యాలను పెంచుకోవడంపై భారత్ కసరత్తు చేస్తోంది. బ్లూమ్‌బెర్గ్ కథనంపై భారత రక్షణ శాఖ



స్పందించలేదు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందంటూ భారత్‌పై ట్రంప్ సర్కారు 25శాతం అదనపు టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చాబహార్ పోర్టుకు ఇచ్చిన మినహాయింపులను తొలగించింది. హెచ్-1బీ వీసాల ఫీజును పెంచింది. తాజాగా విమాన ఇంజిన్ల డీల్‌పై నీలి నీడలు కమ్ముకొన్నాయి.

## నికోలస్ సర్కోజీకి అయిదేళ్ల జైలుశిక్ష

**పారిస్:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీకి అయిదేళ్ల శిక్ష పడింది. పారిస్ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. ఆయనకు లక్ష యూరోల జరిమానా కూడా విధించారు. అక్రమ రీతిలో లిబియా నుంచి నిధులు తీసుకున్నట్లు సర్కోజీపై ఆరోపణలు ఉన్నాయి. నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు పారిస్ కోర్టు తన తీర్పులో వెల్లడించింది. లిబియా నేత మొహమ్మద్ గడ్డాఫీ నుంచి



అక్రమంగా నిధులను సేకరించి 2007 దేశాధ్యక్ష ఎన్నికల్లో సర్కోజీ పోటీ చేసి గెలిచినట్లు ఆరోపణలు ఉన్నాయి. %2007 నుంచి 2012 వరకు ఫ్రాన్స్ అధ్యక్షుడిగా సర్కోజీ చేశారు. అయితే అనేక కేసుల్లో సర్కోజీని నిర్దోషిగా తేల్చింది కోర్టు. 2005 నుంచి 2007 మధ్య అవినీతికి పాల్పడిన కేసులో సర్కోజీపై నేరపూరిత కుట్ర అభియోగాలను మోపారు. సర్కోజీ వయసు 70 ఏళ్లు. పారిస్ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఆయన అప్పీల్ చేసే అవకాశం ఉన్నది. తన వయసు దృష్ట్యా షరతులతో విడుదల చేసే అంశాన్ని ప్రస్తావించనున్నారు. ఫ్రాన్స్‌లో దేశాధ్యక్షుడికి శిక్ష పడడం ఇదే మొదటిసారి.

## ఆన్‌లైన్ స్టోర్ నుంచి ఫోన్ ఛార్జర్లు: పహల్గాం ఉగ్రవాదుల కొనుగోళ్లు

**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను వాడుకొని తమకు అవసరమైన పరికరాలు కొనుగోలు చేసినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. తాజాగా ఉగ్రమూకకు సాయం చేసిన ఒక ఓవర్ గ్రౌండ్ వర్కర్ (ఓజీడబ్ల్యూ)ను దర్యాప్తు బృందాలు అదుపులోకి తీసుకొన్నాయి. అతడి నుంచి కీలక సమాచారం బయటకు వచ్చింది. "ఆపరేషన్ మహాదేవ్ సమయంలో మూడు మొబైల్ ఛార్జర్లను ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి స్వాధీనం చేసుకొన్నాం. ఆ తర్వాత దర్యాప్తులో జరిగిన టెక్నికల్ వెరిఫికేషన్‌లో వీటిల్లో ఒక ఛార్జర్ ఓ ఫోన్‌తో పాటు వచ్చినట్లు గుర్తించాము" అని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు. దీనిని ఓ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌పై కొనుగోలు చేసినట్లు గుర్తించామన్నారు. దీనిని స్థానికంగా ఉండే ఇక్బాల్ కంప్యూటర్స్‌కు చెందిన ముసాయిబ్ అహ్మద్ చోహాన్ అనే వ్యక్తి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఆ తర్వాత తాను దానిని ఎండీ యూసఫ్ కటారికి విక్రయించినట్లు ముసాయిబ్ అహ్మద్ అంగీకరించాడు. ఇక యూసఫ్‌ను దర్యాప్తు అధికారులు ఇంటరాగేషన్ చేయగా.. తానే డాచిగావ్ అడవుల్లో దాగిన ఉగ్రవాదులకు వాటిని అందజేసినట్లు అంగీకరించాడు. ఈ దాడి కేసులో ఉగ్రవాదులకు అవసరమైన వస్తువులు అందజేసినందుకు జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాకు చెందిన మహ్మద్ యూసఫ్ కటారి(26) అరెస్టు చేశారు.

## ఆ మూడు రాష్ట్రాలపై బీజేపీ నజర్




**ఇంటర్నెట్ డెస్క్:** త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బిహార్‌తోపాటు వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు పార్టీ తరఫున భాజపా కీలక నియామకాలు చేపట్టింది. బిహార్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను నియమించింది. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, ఉత్తర్‌ప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యలకు సహాయ ఇన్‌ఛార్జిలుగా బాధ్యతలు అప్పగించింది. సీఆర్ పాటిల్ ప్రస్తుతం భాజపా గుజరాత్ అధ్యక్షుడిగానూ ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను ఇన్‌ఛార్జిగా, త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించింది. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుల్లో ఒకరైన బైజయంత్ పాండా తమిళనాడు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. మురళీధర్ మొహోల్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించారు. తమిళనాడులో అన్నాడీఎంకేతో భాజపా జట్టుకట్టిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వచ్చే ఏడాది మార్చి- ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి.

బిహార్‌లో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు ఇప్పటికే జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నవంబర్ 22వ తేదీతో రాష్ట్ర అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో.. నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకు మూడు విడతల్లో పోలింగ్ జరగొచ్చని అంచనా వేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. 2020లోనూ మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు.


## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే.. పిల్లల్ని వెళ్లగొట్టొచ్చు



**ఇంటర్నెట్‌డెస్క్:** వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. అలా ప్రవర్తించే సంతానాన్ని బయటకు వెళ్లగొట్టొచ్చని తేల్చిచెప్పింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన 'తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం' అండగా నిలుస్తుందని వ్యాఖ్యానించింది. కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ తీర్పు వెలువడింది. 2023లో ఈ వృద్ధ జంట కుమారుడి నుంచి పోషణ ఖర్చులు, అలాగే తమ ఆస్తులు తమకు చెందేలా చూడాలని కోరుతూ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. వారి అభ్యర్థనను పరిశీలించిన ట్రైబ్యునల్.. నెలకు రూ.3000 ఇవ్వాలని, అలాగే ముంబయిలోని వారి ఇంటిని ఖాళీ చేయాలని తీర్పునిచ్చింది. అయితే ముంబయి హైకోర్టు ఆ తీర్పును తోసిపుచ్చింది. 2007 చట్టం ప్రకారం ఆ కుమారుడు కూడా సీనియర్ సిటిజన్ కావడంతో అతడిని ఇంటి నుంచి వెళ్లగొట్టేలా ఆదేశాలు ఇచ్చే న్యాయపరిధి దానికి లేదని పేర్కొంది. అయితే హైకోర్టు పరిగణనలోకి తీసుకున్న కారణం తప్పని సుప్రీం అభిప్రాయం వ్యక్తంచేసింది. ట్రైబ్యునల్ తీర్పును సమర్థించింది. నవంబర్ 30లోగా ఆ కుమారుడు ఇంటిని ఖాళీ చేయాలని గడువు ఇచ్చింది. గతంలోనూ కోర్టు ఈ తరహా తీర్పునిచ్చింది. జన్మనిచ్చిన తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ బాధ్యత వారి కుమారులు, కుమార్తెలదేనని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఆ బాధ్యతను విస్మరించిన వారికి కన్నవారి ఆస్తిని పొందే హక్కులేదని తేల్చి చెప్పింది. వృద్ధాప్యంలో అమ్మానాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు మాట తప్పడంతో మధ్యప్రదేశ్‌కు చెందిన తల్లిదండ్రులు సుప్రీంను ఆశ్రయించారు. ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దుచేసి ఆ ఆస్తిపై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది. తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చట్టం ప్రకారం.. ఏర్పాటైన ట్రైబ్యునళ్లు... కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని తెలిపింది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బదిలీ చేసిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి బాధితులకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రైబ్యునళ్లకు ఉంటుందని ధర్మాసనం స్పష్టంచేసింది.

## హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనం


హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనమని కేంద్ర పెట్రోలియంశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఇంధనం ప్రాముఖ్యతను మరోసారి నొక్కి చెప్పారు. ఇంధన భద్రత, ఆర్థిక పోటీతత్వం, పర్యావరణ బాధ్యతకు కీలకమైన స్తంభంగా పేర్కొన్నారు. 2030 నాటికి భారత్ ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్



హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని కేంద్రమంత్రి చెప్పారు. దీనికి బలమైన పాలసీతో పాటు రూ.19,700 కోట్ల విలువైన ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం మద్దతు ఇస్తుందని తెలిపారు. బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ను స్వీకరించడం ద్వారా సాధించిన విసయాలపై ఆయన స్పందించారు. 2020 నాటికి 10శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని.. తాము ఐదునెలల ముందుగానే లక్ష్యాన్ని సాధించామన్నారు. అప్పుడు 20శాతం బయోఫ్యూయల్ బ్లెండింగ్‌ని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయన్న ఆయన.. తొలి లక్ష్యాన్ని ఐదునెలల ముందుగానే సాధిస్తే.. రెండో లక్ష్యాన్ని ఆరేళ్ల ముందుగానే సాధించామన్నారు. పానిపట్‌లోని ఇండియన్ ఆయిల్ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, విశాఖపట్నంలో టోక్యో ఎనర్జీ బిడ్‌లను ఉటంకిస్తూ.. భారత్‌లో హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చులు ఎలా క్రమంగా తగ్గుతున్నాయో మంత్రి వివరించారు. ఇది పెరుగుతున్న పెట్టుబడిదారుల విశ్వాసమని.. సాంకేతిక పరిపక్వతకు సంకేతంగా పేర్కొన్నారు. ఇండియన్ సోలార్ ఎనర్జీ కార్పొరేషన్.. గ్రీన్ అమ్మోనియా టెండర్లను సైతం హెలెట్ చేశారు. సహజ వాయువు కంటే లాజిస్టికల్ ప్రయోజనాలను బట్టి గ్రీన్ అమ్మోనియాను ముఖ్యమైన ఎగుమతి అవకాశంగా మంత్రి అభివర్ణించారు. కేంద్ర మంత్రివర్గం జనవరి 4, 2023న రూ.19,744 కోట్ల వ్యయంతో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ఆమోదించింది. 2030 నాటికి ఏటా ఐదు ఎంఎంటీ గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతిలో భారత్‌ను ప్రపంచం కేంద్రంగా మార్చాలన్నది ఈ మిషన్ లక్ష్యం.


# ఐదు నియోజకవర్గాలకే కోనసీమ


**కాకినాడ :** వైసీపీ ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన జరిగింది. ఈ పునర్విభజనతో ఏర్పడ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇప్పుడు మరిన్ని మార్పులు జరిగే సూచనలు కనిపిస్తు న్నాయి. ముందు నుంచి మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల పరిధిలో కొంత భాగాన్ని తూర్పుగోదావరి జిల్లాలోను, కాకినాడ జిల్లాలోనూ కలపాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. తాజాగా ఏకంగా మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాలను తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల్లో కలిపాలన్న డిమాండ్ ఊపందుకుంది.. దీనికనుగుణంగా కూటమి ప్రభుత్వం సానుకూలంగా అడుగులు వేస్తోండగా మొత్తం మీద అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మార్పులు ఖాయమనే సంకేతాలు గట్టిగానే ఉన్నాయి. మండటపేట నియోజకవర్గంలో పలు ప్రాంతాలన్నీ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురానికి అత్యంత దూరం. అయితే ఇక్కడ ప్రాంత ప్రజలు తమకు అత్యంత సమీపంలో ఉన్న తూర్పుగోదావరి జిల్లా పరిధిలోకి కలపాలన్న డిమాండ్ మొదటి నుంచి వినిపిస్తున్నారు. ఈ తరహా డిమాండ్ ముఖ్యంగా మండపేట నియోజకవర్గంలోని కేశవరం తదితర ప్రాంతాల్లో ఎక్కువగా వినిస్తోంది. ఆలమూరు మండల పరిధిలోకి వచ్చే బడుగువాని లంక ప్రాంతంలో కూడా ఈతరహా డిమాండ్ వినిపించింది.. ఇది కొత్తపేట నియోజకవర్గ పరిధిలోనిది గనుక ఆ అవకాశం లేదనే చెప్పాలి. అయితే ఇటు రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలోకి వచ్చే పలు ప్రాంతాలన్నీ కాకినాడకు అత్యంత సమీపం.. ఈ ప్రాంతాలనుంచి కాకినాడ వెళ్లాలంటే కేవలం 5 నుంచి 10 కిలోమీటర్లు దూరం మాత్రమే. అయితే వీరంతా కూడా కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం రావాలంటే గౌతమీ నదీపాయ దాటి రావాలి. లేదా పుదుచ్చేరి యానాం నుంచి అమలాపురం రావాల్సి ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని పక్కజిల్లాలకు అత్యంత సమీపంలోని ప్రజలంతా ఈ డిమాండ్‌ను జిల్లాల పునర్విభజన నాటి నుంచి వినిపిస్తున్నారు.. ఇటువంటి ఇబ్బందుల ఉన్నందున ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే తాళ్ల రేవు మండలాన్ని కాకినాడ జిల్లాలోకి చేర్చారు. మూడు జిల్లాల్లో కేవలం ఈ ప్రాంతం మాత్రమే నియోజకవర్గంతో సంబంధం లేకుండా పక్క జిల్లాలోకి మార్చారు అధికారులు.జిల్లాల పునర్విభజనలో కోనసీమ జిల్లాను అమలాపురం పార్లమెంటు పరిధినే జిల్లాగా నిర్ధారించిన పరిస్థితి ఉంది. అమలాపురం పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఏడు నియోజకవర్గాలున్నాయి. అమలాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు, రామచంద్రపురం, మండపేట.. ప్రస్తుతం రామచంద్రపురం కాకినాడ జిల్లాలో కలిపేందుకు ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తోన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పూర్తి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే కాకినాడ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తున్నవారికి తన సంఘీభావం కూడా తెలియజేశారంటున్నారు.. ఇదిలా ఉంటే మండపేట నియోజకవర్గాన్ని కూడా తూర్పుగోదావరి జిల్లాలోకి మార్చేందుకు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది.. ఈయన కూడా అక్కడి ప్రజలకు త్వరలోనే ఈసమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది... కూటమి ప్రభుత్వం కొలువతీరాక జిల్లాల పునర్విభజనలోజరిగిన లోపాలన్నింటిని సవరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.. ఇందులోభాగంగా ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ సంఘం ఇప్పటికే పలువురి నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనల్ని సేకరించింది. త్వరలోనే గత లోటుపాట్లను సవరించడంతోపాటు మరికొన్ని జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. ఇదే జరిగితే కోనసీమ ప్రాంతం చిక్కిపోయే పరిస్థితి తప్పదు.. అంటే కోనసీమ జిల్లా ఇకపై అయిదు నియోజకవర్గాలకే పరిమితం కానుంది.. రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాలు పక్క జిల్లాల్లో కలిసిపోయే పరిస్థితి కారణం నియోజకవర్గాల పునర్విభజన జరిగితేనే కానీ కొన్ని ప్రాంతాలు పక్క జిల్లాల్లోకి కలిపే అవకాశం లేదు. అందుకే కోనసీమ జిల్లాను అయిదు నియోజకవర్గాలకే పరిమితం చేసి పార్లమెంటు పరిధిని మాత్రం కదిపే అవకాశం లేనందున దాన్ని అలానే కొనసాగిస్తారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.




# రెడ్ బుక్ వర్సెస్ డిజిటల్ బుక్

**విజయవాడ :** వైసీపీ శ్రేణుల్లో డిజిటల్ బుక్ యాప్ జోష్ నింపుతోంది. మంత్రి నారా లోకేశ్ రెడ్‌బుక్‌కు కౌంటర్‌గా డిజిటల్ బుక్ ప్రారంభిస్తామని ఆ మధ్య మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇవాళ తాడేపల్లిలో నిర్వహించిన వైసీపీ కీలక సమావేశంలో డిజిటల్ బుక్ యాప్‌ను వైఎస్ జగన్ లాంచ్ చేయడం విశేషం.కూటమి నాయకులు, కార్యకర్తలు, పోలీస్, ఇతర ప్రభుత్వ అధికారులు అధికారాన్ని అడ్డు పెట్టుకుని వేధిస్తే, వాళ్ల వివరాలన్నింటినీ డిజిటల్ బుక్ యాప్‌నకు పంపాలని జగన్ కోరారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కర్నీ వదిలిపెట్టమని, చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని మరోసారి జగన్ హెచ్చరించారు. అన్యాయానికి గురైన కార్యకర్తలు డిజిటల్ బుక్ ఉపయోగించుకోవాలన్నారు జగన్. అధికారంలోకి వచ్చాక ప్రత్యేక బృందాలను పెట్టి దర్యాప్తు జరిపిస్తామన్నారు. సప్తసముద్రాల అవతల ఉన్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టి శిక్షిస్తామన్నారు జగన్. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చాక ప్రత్యేక బృందాలను పెట్టి దర్యాప్తు జరిపిస్తామని.. చట్టం ముందు నిలబెడతామని జగన్ పేర్కొన్నారు.అలాగే కూటమి పాలనలో ఇబ్బందిపడిన, పడుతున్న ప్రతి ఒక్కరికీ అండగా వుంటామని, అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెడ్‌బుక్ తీవ్ర వివాదాస్పదం అయిన సంగతి తెలిసిందే. ఏపీలో రెడ్‌బుక్ పాలన సాగుతోందని, ప్రత్యర్థులపై వేధింపులు పతాక స్థాయికి చేరాయని వైసీపీ తీవ్ర విమర్శలు చేస్తోంది. అయినప్పటికీ మంత్రి నారా లోకేశ్ వెనక్కి తగ్గలేదు. పైగా రెడ్‌బుక్‌కు ప్రజానుమతి వుందని ఆయన పదేపదే చెబుతున్నారు. ఎన్నికలకు ముందు రెడ్‌బుక్ రాయడం మొదలు పెట్టానని, అధికారంలోకి వచ్చిన తర్వాత అంతుచూస్తానని హెచ్చరించడాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు.ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టడంతో రెడ్‌బుక్‌కు ప్రజల ఆమోదం వుందని ఆయన ప్రచారం చేసుకోవడం గమనార్హం. దీనికి కౌంటర్‌గా వైసీపీ ఏకంగా డిజిటల్ బుక్‌నే తెరిచింది. రెడ్‌బుక్ అనేది కేవలం లోకేశ్ మాత్రమే రాసుకున్నది. కానీ డిజిటల్ బుక్‌లో ప్రతి వైసీపీ కార్యకర్త, నాయకుడు తమకు జరిగిన అన్యాయాన్ని, వేధింపుల్ని రికార్డ్ చేయనున్నారు. గ్రామస్థాయి మొదలుకుని, రాష్ట్రస్థాయి నాయకత్వం వరకూ కూటమి పాలనలో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రతి ఒక్కరూ తమ బాధను నిక్షిప్తం చేయనున్నారు.ఇదిలా వుండగా, పలువురు నాయకులు జగన్‌ను నేరుగా ఒక ప్రశ్న అడిగినట్టు తెలిసింది. ఒకవేళ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, తమను ఇబ్బంది పెట్టిన వాళ్లంతా తిరిగి పార్టీలోకి వస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారని తెలిసింది. జగన్ స్పందిస్తూ, అలాంటి వాళ్లు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌వోసీ) ను పార్టీ నాయకుల నుంచి తీసుకోవాల్సి వుంటుందని స్పష్టం చేసినట్టు తెలిసింది






**అప్పట్లో లోకేష్ రెడ్ బుక్..**

టీడీపీ విపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలను వెంటాడింది వైసీపీ ప్రభుత్వం. చివరకు కుప్పంలో చంద్రబాబును సైతం విడిచిపెట్టలేదు. యువగళం ప్రారంభించిన లోకేష్ కు అడుగడుగునా చుక్కలు చూపించారు. అయినా వెనక్కి తగ్గని లోకేష్ ఒక రెడ్ బుక్ తో కనిపించేవారు. ఈ క్రమంలో యువగళం ముగింపు సభలో రెడ్ బుక్ పై ఫుల్ క్లారిటీ ఇచ్చారు. వైసీపీ హయాలో టీడీపీ శ్రేణులను ఇబ్బండిపెట్టిన ప్రతిఒక్కరి పేర్లు రాసుకుంటున్నానని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రెడ్ బుక్ కు ఎనలేని ప్రాధాన్యం దక్కింది. ఎందుకంటే వైసీపీ నేతల వరుస అరెస్టులుతో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైసీపీ ఆరోపించడం ప్రారంభించింది.

**డిజిటల్ బుక్ ఆవిష్కరణ**

అయితే రెడ్ బుక్ మాదిరిగా మనం కూడా ఒక బుక్ రాసుకొందామని వైసీపీ నేతలు కోరడంతో డిజిటల్ బుక్ ప్రారంభించారు జగన్. ఈ రోజు తాడేపల్లిలో పార్టీ నాయకుల సమావేశంలో డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారు జగన్. ప్రతి ఒక్కరి వివరాలు డిజిటల్ బుక్ లో రాయాలని.. ఆధారాలుంటే నమోదు చేయాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సప్త సముద్రాల అవతల ఉన్నా తెచ్చి శిక్షిద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తగ్గేదేలే.. వదిలేదిలే అంటూ తేల్చిచెప్పారు. వైసీపీ కార్యకర్తల జోలికి వచ్చిన వారిని విడిచిపెట్టమని హెచ్చరించారు. జగన్ హెచ్చరికలను వైసీపీ సోషల్ మీడియా విభాగం వైరల్ చేస్తోంది.

## వాళ్ల బలహీనతే...వీరి బలం

**విశాఖపట్టణం :** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేసినందుకు కేంద్రానికి ధన్యవాదాలు చెబుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ శాసనమండలిలో అధికార పార్టీ తీర్మానం ఆమోదించింది. ఈ తీర్మానానికి వైఎస్ఆర్‌సీపీ మద్దతు పలికింది. ఇలా అనడం కన్నా మద్దతు పలకాల్సిన పరిస్థితిని తెలుగుదశం పార్టీ సృష్టించింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయాలు, ప్రకటనలు చేయలేని పరిస్థితుల్లో వైఎస్ఆర్‌సీపీ ఉంది. అందుకే ఈ తీర్మానాన్ని వ్యూహాత్మకంగా ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం లభించేలా చేశారు. దీని వల్ల వైఎస్ఆర్‌సీపీ రాజకీయంగా ఓ మంచి ఆయుధాన్ని కోల్పోయింది. భవిష్యత్ లో ఎప్పుడూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనే అంశంపై విమర్శలు చేయలేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది ఏపీలో కీలక రాజకీయ అంశం. స్టీల్ ప్లాంట్ ను గతంలో కేంద్రం ప్రైవేటీకరణ చేయడానికి వేగంగా నిర్ణయాలు తీసుకుంది. గత ఎన్నికల తర్వాత మారిన పరిస్థితుల్లో... ఎన్డీఏలో నెంబర్ 2గా ఉన్న టీడీపీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని స్పష్టం చేసింది. టీడీపీ డిమాండ్ కారణంగా ప్రైవేటీకరణపై కేంద్రం వెనక్కి తగ్గింది. భారీగా ఆర్థిక సాయం ప్రకటించి ప్లాంట్ ను మళ్లీ గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉండదని కేంద్ర మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా చెబుతోంది. కానీ కార్మికుల్లో, ఇతర రాజకీయ పార్టీల్లో మాత్రం సందేహాలు అలాగే ఉన్నాయి. స్టీల్ ప్లాంట్ లో ఖర్చులు తగ్గించుకునేందుకు సిబ్బందిని తగ్గించడంతో పాటు వివిధ రకాల పొదుపు చర్యలు తీసుకుంటున్నారు. పలు విభాగాల్లో ప్రైవేటు సంస్థలకు బాధ్యతలు ఇస్తున్నారు. ఇవన్నీ ప్రైవేటీకరణ సంకేతాలేనని కాంగ్రెస్, వైసీపీ నేతలు విమర్శిస్తూ వస్తున్నారు. మండలిలలో ప్రైవేటీకరణ చేయనందుకు కేంద్రానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానాన్ని వైసీపీ పక్ష నేతగా సమర్థించిన బొత్స సత్యనారాయణ కూ?డా ప్రైవేటీకరణ జరుగుతోందని అంటున్నారు. ఇటీవల ఓ రౌండ్ టేబుల్ సమావేశంలో కూడా పాల్గొన్నారు. అలాంటి నేతకు శాసనమండలిలో తీర్మానానికి మద్దతివ్వాల్సిన పరిస్థితి కల్పించారు. ఇప్పుడు మండలిలో ప్రైవేటీకరణ జరగదని.. సంతోషం వ్యక్తం చేసి తీర్మానానికి మద్దతిచ్చి బయట ప్రైవేటీకరణ జరుగుతోందని రాజకీయం చేస్తే.. అందరూ ఆయన విశ్వసనీయతను ప్రశ్నిస్తారు. వైసీపీ అధినేత జగన్.. ఢిల్లీలో ఎన్డీఏకే బాసటగా ఉండాలనుకుంటున్నారు. ఏ బిల్లు పెట్టిన తనకు ఉన్న బలం మేరకు వైసీపీ ఎన్డీఏకు మద్దతు ఇస్తోంది. రాష్ట్రంలో ఎన్డీఏ ఉంది. రాష్ట్రంలో బీజేపీని ఏ మాత్రం విమర్శించడం లేదు. ఏపీలో ఉన్న ఎన్డీఏ కాని టీడీపీ అని..టీడీపీనే విమర్శిద్దామని ఆ పార్టీ నేత ధర్మాన ప్రసాదరావు ఇప్పటికే పిలుపునిచ్చారు.

## బాబు ష్యూరిటీ.. జాబు గ్యారెంటీ

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగాలిచ్చామని పేర్కొన్నారు. ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది... మంచి చేయరు.. మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేరని మండిపడ్డారు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు.. కానీ, ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించిన లోకేశ్ టీంను అభినందించారు. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం... సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని వెల్లడించారు. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చి... ధరలు తగ్గించారని అన్నారు. పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గతంలో ఉండేది... కానీ తెదేపా ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు ఇచ్చామని తెలిపారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నామని, సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్నభోజనం అందిస్తున్నామని తెలిపారు. పేరెంట్- టీచరు మీటింగులు నిర్వహిస్తున్నాం.. మన బడి- మన భవిష్యత్ పేరుతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నామని అన్నారు. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీల ప్రక్రియ పూర్తి చేశామని గుర్తు చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా... ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామని వెల్లడించారు. నారా లోకేశ్.. నో బ్యాగ్ డే విధానం తెచ్చారని ఇది వినూత్నంగా ఉందన్నారు. ఈసారి స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చామని తెలిపారు. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చని స్పష్టం చేశారు. విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలని సూచించారు. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలన్నారు. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయననేది టీచర్లు ఊహించగలగాలని తెలిపారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. నేను నిత్య విద్యార్థిని... కొత్త విషయాలు నేర్చుకుంటాను.. ప్రజలకు ఉపయోగపడతాయనుకుంటే వాటిని అమలు చేస్తానన్నారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం.. 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు... ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయని వెల్లడించారు. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు... ఇది మరింతగా పెరగాలని అభిప్రాయపడ్డారు. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేశ్ ఛాలెంజ్‌గా తీసుకున్నారన్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మెగా డీఎస్సీ విజేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తప్పు చేయను.. తప్పు చేస్తే వదలను

-మొదటిపేజీ తరువాయి

జైలులో చిత్రహింసలకు గురి చేశారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిని 45 సార్లు అరెస్టు చేశారు. రాజధాని మహిళా రైతుల ఇళ్ల బాత్రూమ్‌లపై డ్రోన్‌లు ఎగురవేశారు. న్యాయస్థానం-దేవస్థానం కార్యక్రమం చేపడితే ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. రాష్ట్రం నుంచి అనేకమంది పారిశ్రామికవేత్తలు పారిపోయారు. సింగపూర్ ప్రభుత్వంపై అనేక ఆరోపణలు చేశారు. భయపెట్టారు. అయినప్పటికీ.. రాజధాని మాస్టర్‌ప్లాన్ ఉచితంగా ఇవ్వడానికి సింగపూర్ ప్రతినిధులు అంగీకరించారు. నావి కక్ష రాజకీయాలు కావని గుర్తుపెట్టుకోవాలి. అలిపిరి వద్ద నా కారును మావోయిస్టులు పేల్చారు. నాతోపాటు కారులో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. 23 క్లెమోర్ మైన్స్ పేల్చినా కూడా నేను బయటపడ్డాను. తుపాకీతో సమస్యలు పరిష్కరిస్తామనడం సరికాదని పోరాడాను. జనజీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టులకు పిలుపునిచ్చాను. పోరాడితే నాపై దాడి చేసే పరిస్థితి. కానీ, నేను భయపడలేదు. రాష్ట్ర భవిష్యత్ కోసం నా ప్రాణాలు పోయినా ఫర్వాలేదని కష్టపడ్డాను.

**చట్టాలకు మరింత పదును పెడతాం**

రాయలసీమ రత్నాల సీమగా మారుతోంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే పార్టీలు ఉండాలి. కూటమి ప్రభుత్వం పద్ధతి ప్రకారం పని చేస్తోంది. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెడతాం. నేర ప్రవృత్తి ఉండే వ్యక్తులను కట్టడి చేసే బాధ్యత తీసుకుందాం. 2027 నాటికి ప్రపంచంలో భారత్ నెంబర్ వన్‌గా ఉంటుంది. భారత్‌లో నంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ ఉండాలి. ప్రపంచంలో తెలుగు జాతి నంబర్ వన్‌గా ఉండాలనేది ప్రభుత్వ సంకల్పం. రాయలసీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేయడం తెదేపా విధానం. నేర ప్రవృత్తి ఉండే వ్యక్తులను కట్టడి చేసే బాధ్యత తీసుకుందాం." అని చంద్రబాబు అన్నారు.

**అసెంబ్లీకి డుమ్మా.. ఎమ్మెల్యేలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం**

ఆలస్యంగా వచ్చి, అసెంబ్లీ సమావేశాలు పూర్తికాక ముందే వెళ్తున్న ఎమ్మెల్యేలపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కీలక చర్చల సమయంలో సభ్యుల గైర్హాజరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశం ప్రారంభమయ్యే సమయానికి శాసనసభలో 30 మంది ఎమ్మెల్యేలున్నారు. వెంటనే అసెంబ్లీలో విప్‌లను చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అప్రమత్తం చేశారు. సీఎం ఆరా తీయడంతో సమావేశానికి డుమ్మా కొట్టిన ఎమ్మెల్యేలకు విప్‌లు ఫోన్లు చేశారు. అప్పటికప్పుడు 17 మంది ఎమ్మెల్యేలను పిలిపించారు. పూర్తి స్థాయిలో సభ్యులు హాజరయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## టీడీపీ, బీజేపీలకు బిగ్ షాక్.. వైఎస్సార్‌సీపీలోకి కీలక నేతలు

-మొదటిపేజీ తరువాయి

యాదవ్ (స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్), లోక్‌నాథ్ యాదవ్ (డీసీసీబీ బ్యాంక్ మాజీ డైరెక్టర్), ప్రదీప్ వెంకటేష్ యాదవ్ (మాజీ రైల్వే బోర్డ్ మెంబర్), షబ్బీర్ అహ్మద్, ఫైరోజ్ (8వ డివిజన్ టీడీపీ నాయకులు), పలువురు బీజేపీ నేతలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఎస్‌వీ మోహన్ రెడ్డి, కర్నూలు పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, కర్నూలు సిటీ వైఎస్సార్‌సీపీ ప్రెసిడెంట్ అహ్మద్ అలీఖాన్, పలువురు కర్నూలు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## దసరా తర్వాత ఫీల్డ్‌లోకి...

-మొదటిపేజీ తరువాయి

అంశాలపై చర్చించనున్నట్లు తెలిసింది. . దీంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై కూడా వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. అయితే అన్నింటికంటే ముఖ్యమైనది జగన్ తో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీల రాజీనామాల విషయంలోనూ జగన్ ఈ సమావేశంలో చర్చించే అవకాశముందని అంటున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు శాసనసభకు రావడం లేదని కానీ జీతాలను తీసుకుంటున్నారని, స్పీకర్ దగ్గర నుంచి అందరూ విమర్శిస్తున్న నేపథ్యంలో జగన్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయంటున్నారు. అయితే రాజీనామాలకు మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు మాత్రం సిద్ధంగా లేరని కూడా ఒక వాదన నడుస్తుంది. ఎందుకంటే కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీని ఉప ఎన్నికల్లో ఎదుర్కొనడం కష్టమవుతుందని, అందుకు పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ఉదాహరణ అని పలువురు నేతలు అంటున్నారు. మరొకవైపు జగన్ ఈ సమావేశంలో రాజీనామాల విషయంలో చర్చించే అవకాశముండదని సీనియర్ నేతలు చెబుతున్నారు. అది ప్రచారం మాత్రమేనని, అయితే ఆయన జనంలోకి వెళ్లేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవడానికే ఈ సమావేశాన్ని పెట్టారని అంటున్నారు. అందుకే అందరి అభిప్రాయాలను తెలుసుకోవడానికే ఈ సమావేశానికి వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీఏసీ మెంబర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలను ఆహ్వానించార. సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరినట్లు అంటున్నారు. రాష్ట్రంలో జగన్ పర్యటనపై ఈ సమావేశంలో క్లారిటీ వచ్చే అవకాశముందని చెబుతున్నారు.

## సంపాదకీయం

# యువత అమెరికా కలలు కల్లలేనా?

దుర్మార్గమైన 50 శాతం టారిఫ్ వడ్డన తర్వాత ట్రంప్ అన్నయ్య తన భారతీయ సోదరులకు మరో దుర్మార్గపు వడ్డన సిద్ధం చేశారు. హెచ్‌వన్–బి వీసా ఫీజు పెంచి ఇప్పటికే అతలాకుతలమైపోతున్న భారత ప్రజానీకానికి మరో గిఫ్ట్ ప్యాకెట్ ఇచ్చారు. హెచ్‌వన్–బి వీసా మీద పనిచేస్తున్న ఉద్యోగులు అమెరికాకు బయట ఉంటే తక్షణమే అమెరికా గడ్డమీద అడుగుపెట్టం డోయ్ అని ధంకా కొట్టారు. ఇదే అనువైన సమయమని అమెరికాకు భారత్ నుండి ఫ్లైట్ చార్జీలు 50 వేల నుండి లక్షలకు పెంచేశారు. ఈ చర్యలతో కుదేలైపోతున్న ఐటీ రంగం మన కళ్ల ముందు కనిపిస్తోంది. హెచ్‌వన్–బి వీసా ఉద్యోగులు ఇక నుండి తమ వీసా కోసం మూడు వేలు, అయిదు వేల డాలర్లు చెల్లించే కథకు ఫుల్ స్టాప్. నేడు అమెరికా కలలను సాకారం చేసుకోవాలనుకుంటే 85 లక్షల రూపాయలు సంవత్సరానికి వీసా కోసం మాత్రమే ఖర్చు పెట్టాల్సిన గడ్డు పరిస్థితి వచ్చింది. అంటే 1900 శాతం ఛార్జ్ పెరిగింది. సెప్టెంబర్ 20న అమెరికా కాలమానం ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త వీసాల కోసం ఇక నుండి 85 లక్షల రూపాయలను సంవత్సరానికి ఖర్చు చేయాల్సి ఉంటుంది. హెచ్‌వన్–బి వీసాను 1990లో అమెరికా అమలు చేసింది. టెంపరరీగా తమ దేశంలోని కొన్ని రంగాల్లో పనివారు అవసరం అని భావించి ఈ వీసాను ప్రమోట్ చేసింది. 2023లో 23 శాతం ఇండియన్ ఇంజినీర్లు అమెరికాలో ఈ వీసా ద్వారా పనిచేశారు. అది 2025లో 65 శాతానికి చేరుకుంది. ఇప్పుడు ఈ ఫీజు పెంచడంతో అమెరికాలో ఈ వీసాలను ఉపయోగించుకున్న కొన్ని కంపెనీలు నేడు ఇరకాటంలో పడ్డాయి. హిందుస్థాన్ టైమ్స్ ప్రకారం, 2024లో మూడు లక్షల 99వేల 395 మందికి హెచ్‌వన్–బి వీసా మంజూరు కాగా, అందులో భారతదేశం శాతం 71గా ఉంది. చైనా శాతం 11.7గా ఉంది. 2022లో భారత దేశం శాతం 81గా ఉంది. అక్టోబర్ 2022 నుండి సెప్టెంబర్ 2023 వరకు మంజూరైన నాలుగు లక్షల వీసాలలో 72 శాతం వీసాలు ఇండియన్స్ కోసమే కంపెనీలు వాడుకున్నాయి. ఈ లెక్కన చూస్తే, అత్యంత ప్రభావం భారతదేశం మీద మాత్రమే పడబోతుందని స్పష్టమవుతుంది. ప్రపంచీకరణ తర్వాత 1990ల నుండి వచ్చిన ఐటీ బూమ్ భారతదేశ కంపెనీలకు, భారతదేశ యువతరానికి ప్రాణవాయువును అందించింది. ఇంజనీరింగ్ డిగ్రీలు చేసి అమెరికా వెళ్లి లక్షలు గడించి తమ కలల్ని సాకారం చేసుకోవాలనుకున్న ఒక తరం ఆ రోజుల్లో సిద్ధమయింది. తమ కుటుంబ సభ్యులు యూఎస్‌లో ఉన్నారని చెప్పుకుంటూ గర్వంగా ఫీల్ అయ్యే ఒక అసహజమైన సాంస్కృతిక వాతావరణం ఏర్పడింది. దానికి తోడు అమెరికా అల్లుడు అంటూ వివాహాల మార్కెట్ రేట్లు కూడా అలానే పెరిగాయి. ఇంజనీరింగ్ కాలేజీలు అమెరికా ఆశలు అమ్ముకొని పుట్టగొడుగుల్లా వ్యాపించి లక్షలు వసూలు చేసేసి డిమాండ్ కంటే సప్లైని పెంచేసి లాభాల సంచుల్ని నింపుకున్నాయి. అమెరికాలో భారతీయ నిపుణులకు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలు వీసా ఖర్చులను కంపెనీలే భరిస్తాయి. అయితే అది అప్పుడున్న పరిస్థితి. ప్రస్తుతం సంవత్సరానికి 85 లక్షలు చెల్లించడానికి దాదాపు 70 శాతం ఉద్యో గులకు అలాంటి జీతాలు లేవు. మరి కంపెనీలు ఇంత అధిక శాతాన్ని వీసా కోసం ఆ దేశాలకు ఎందుకు అందిస్తాయి? అన్నది ఒక ప్రశ్న. కాబట్టి ఈ రిస్కు ఏ కంపెనీలు కూడా ఇకముందు తీసుకునే పరిస్థితిలో ఉండవు. అవి ఐటీ స్టాప్ మీద విడిచి పెట్టేస్తాయి. వారు కూడా అంతంత ఫీజులను చెల్లించే స్థితిలో ఉండకపోవడం ద్వారా కొత్తవారు అమెరికా కలల్ని కలలుగానే ఉంచేసుకుంటారు. అంతర్జాతీయ పెట్టుబడికి ఒక నేల కావాలి. అత్యంత చవగ్గా దొరికే శ్రామికులు కావాలి. వారు శారీరక శ్రామికులైనా, మేధా శ్రామికులైనా సూత్రం ఒక్కటే. అందుకే ప్రపంచీకరణ అంటూ వారి ప్రయోజనాలకు పనికొచ్చే విధంగా వ్యవస్థను అటూ ఇటూ సర్దు కున్నారు. చవగ్గా దొరికే శ్రామికుల్ని గతంలో తేయాకు పంటల్లో బ్రిటీష్ వారు ఉపయోగించిన విధంగానే, అమెరికాలో ఐటీ పరి శ్రమలో కూడా ఉపయోగించుకున్నారు. ప్రయోజనం పొందింది రెండు వైపులా కార్పొరేట్ వర్గాలే.. మరలా ఇదే ఐటీ శ్రామికులు దేశానికి ముప్పు అని కొత్త ప్రవ చనాలు వల్లిస్తున్నారు. ఐటీ శ్రామికులు అమెరికా లాంటి దేశాలకు పయనించడం ద్వారా ఆ దేశాలకు బాగా పనికొచ్చింది. ప్రయోజనం పొందింది ఆ దేశాల కార్పొరేట్ వర్గమే. మరలా అవుట్ సోర్సింగ్ అంటూ అవే సర్వీసులు మరింత తక్కువ జీతాలకు భారతీయ శ్రామికులతో పని చేయించి ప్రయోజనం పొందింది మరలా కార్పొరేట్ వర్గమే. ఇదే శ్రామికులు సరైన ఉత్పత్తిని అందించడం లేదని పన్నెండు, పద్నాలుగు గంటలు పని చేయమని సెల విచ్చింది అవే కార్పొరేట్లు. అంతకంటే ఉన్నతమైన మరో మార్గం లేక అందులోనే అడ్జస్ట్ అయిపోయిన ఒక వర్గం ఇది. దేశాల మార్కెట్లు ఓపెన్ చేయాలనీ, గోద్రెజ్ తాళాలు కూడా బద్దలు కొట్టేసి ఓపెన్ చేయాలనీ దాన్నే ప్రపంచీకరణ అంటారనీ, ప్రపంచీకరణలో ప్రతి దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందనీ 1990 నుండి మనకు నేర్పారు. మనం కూడా ఉత్తమ విద్యార్థుల్లాగా దాన్నే కంఠస్థం చేశాం. మరి ఇప్పుడు చూస్తే కథ, స్క్రీన్ ప్లే మరోలా మారిపోయింది.

# సెబీకి విశ్వసనీయత ఉందా!




షార్ట్– సెల్లింగ్‌లో 24 జనవరి 2023న ప్రత్యేకత కలిగిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ కంపెనీ షేరు ధర పడిపోతుందనే అంచనాతో దాని ధరపై పందెం వేయడం – అదానీ గ్రూప్ అకౌంటింగ్ అక్రమాలు, స్టాక్ మానిప్యులేషన్, షేర్ ధరలను పెంచడానికి ఆఫ్ షోర్ షెల్ కంపెనీలను ఉపయోగించిందని ఆరోపిస్తూ 106 పేజీల నివేదికను ప్రచురించింది. గత వారం ఈ ఆరోపణలలో కొన్నింటిని సెబీ తోసిపుచ్చింది. దాని నిబంధనల ప్రకారం అదానీ కంపెనీలు, సంబంధిత పార్టీల మధ్య ఎటువంటి లావాదేవీలు జరగలేదు. అందువల్ల, పెట్టుబడిదారులకు బహిర్గతం చేయవలసిన అవసరం లేదు. అవి మార్కెట్ మానిప్యులేషన్‌కు కారణమని పేర్కొంది. డబ్బులు దారి మళ్లించినట్లు లేదా నిధులను మళ్లించినట్లు లేదా పెట్టుబడిదారులు డబ్బును కోల్పోయినట్లు ఎటువంటి ఆరోపణలు లేవని కూడా సెబీ పేర్కొంది. అదానీ కంపెనీలు ఏదైనా సంస్థ నుండి తీసుకున్న రుణాలను దర్యాప్తు ప్రారంభానికి ముందే తిరిగి చెల్లించారని కూడా సెబీ పేర్కొంది. యోగ్యత ఆధారంగా, నిందించబడిన లావాదేవీలను తారుమారు లేదా మోసపూరిత లావాదేవీలు లేదా అన్యాయమైన వాణిజ్య పద్ధతులుగా వర్గీకరించలేమని కూడా నిర్ధారించబడింది. రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం, సెబీ అదానీ సంస్థలపై రెండు అభియోగాలను తొలగించింది, కానీ ఇన్‌సైడర్ ట్రేడింగ్ నుండి పబ్లిక్ ఫ్లోట్ ఉల్లంఘనల వరకు 22 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. గత సంవత్సరం, షార్ట్–సెల్లర్ సెబీ మాజీ చీఫ్ మాధబి పూరి బుచ్ అదానీ గ్రూప్ ఉపయోగించే ఆఫ్‌షోర్ నిధులతో సంబంధాలు కలిగి ఉన్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. మే నెలలో భారతదేశ అవినీతి నిరోధక వాచ్‌డాగ్ హిండెబర్గ్ ఆరోపణల ఆధారంగా ఆమెపై మోపబడిన అన్ని అవినీతి ఆరోపణల నుంచి ఆమెను తొలగించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో, హిండెబర్గ్ రీసెర్చ్ వ్యవస్థాపకురాలు నేట్ ఆండర్సన్, కంపెనీని ప్రారంభించిన ఎనిమిది సంవత్సరాల తర్వాత దానిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. హిండెన్‌బర్గ్ విడుదల చేసిన నివేదికతో ప్రపంచం యావత్తూ గగ్గోలు పెట్టగా సెబీ ఆ కీలక ఆరోపణల్ని తోసిపుచ్చడం దారుణం. భారతదేశంలోని అతి ముఖ్యమైన రెగ్యులేటరీ సంస్థ సైతం అదానీ తదితర కార్పొరేట్లకు అనుకూలంగా మారిందనడానికిది తాజా తార్కాణం. అదానీపై హిండెన్‌బర్గ్ ఆరోపణలు నిరూపణ కాలేదు. అదానీ గ్రూప్ కంపెనీలు ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడలేదు. ఆ సంస్థపై జరిమానా విధించాల్సిన అవసరం లేదు అని సెబీ హోల్ టైం మెంబర్ కమలేష్ చంద్ర వర్షనేరు తన ఆర్డర్‌లో పేర్కొనడం దిగజారుడు తనానికి నిదర్శనం. దీంతో అదానీ పవర్, గౌతం అదానీ, రాజేష్ అదానీలపై కొనసాగుతున్న దర్యాప్తు కార్యకలాపాలకు సెబీ మంగళం పాడింది. అదానీ గ్రూప్ తన కంపెనీల ఆదాయాన్ని పెంచడానికి, షేర్ల ధరలను కృత్రిమంగా మార్చడానికి విదేశీ బినామీ, షెల్ కంపెనీలను వాడుకుందని, అదానీ తీవ్ర ఆర్థిక మోసాలకు పాల్పడ్డారని అప్పట్లో వెల్లడించింది. ఆ దెబ్బతో ఆ సమయంలో స్టాక్ మార్కెట్‌లో అదానీ గ్రూపు కంపెనీల విలువ దాదాపు లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ ఆర్థిక అక్రమాలను నిశితంగా పరిశీలించామని, సాక్ష్యాలను సంపాదించామని, దాదాపు 100 పేజీల సాక్ష్యాలను రిపోర్ట్‌లో హిండెన్‌బర్గ్ పేర్కొంది. అయినా అవేవీ సెబీ విచారణలో అక్కరకు రాలేదు లేదా వాటిని చూడ నిరాకరించినట్టుంది. ఏలినవారి మద్దతుగల శతకోటీశ్వరుడు తప్పు చేశారనీ, ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారనీ సెబీ చెప్పగలదా? ముమ్మాటికీ అలాంటిది అసంభవమని గత పదేళ్ల చరిత్ర చెబుతోంది. అప్పటి సెబీ చైర్‌పర్సన్ మాధబి పురీ బుచ్‌కు అదానీ గ్రూపు సంస్థలతో ఉన్న అక్రమ ఆర్థిక సంబంధాన్ని సైతం హిండెన్‌బర్గ్ బయటపెట్టిన విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ ఆరోపణలు నిరాధారం అంటూనే బెర్ముడా, మారిషస్ వంటి అఫ్ షోర్ కంపెనీల్లో, అందునా గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీ ఆధ్వర్యంలోని ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్లు బుచ్ ఫ్యామిలీ అంగీకరించిన విషయం లోకానికెరుకే! తన భర్త బాల్య స్నేహితుడు నిర్వహిస్తున్న ఫండ్‌లోనూ పెట్టుబడులు పెట్టారని మాధబి అప్పట్లో ధ్రువీకరించారు. 'అదానీ గ్రూపు సంస్థల్లో పెట్టుబడుల తీరును సమీక్షించాల్సిన సెబీ చైర్మన్‌కు వాటిల్లో వ్యక్తిగత పెట్టబడులు, ఇతర స్పాన్సర్ల నిధులు ఉన్నాయి. ఇది విరుద్ధ ప్రయోజనాల అంశం కిందకు వస్తుంది' అని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. అదానీ కంపెనీలతో సెబీ మాజీ చైర్‌పర్సన్ మాధబి చరిత్ర ఇదే. దేశంలో కార్పొరేట్ కంపెనీల ఆర్థిక వ్యవహారాలను నియంత్రించవలసిన సంస్థకు అధినేతలుగా అటువంటి వ్యక్తులను నియమించడంలోనే అసలు తిరకాసు ఉంది. నయా ఉదారవాద ఆర్థిక విధానాల అమలు క్రమంలో దేశంలో కార్పొరేట్లు, బ్యూరోక్రాట్లు, రాజకీయ నాయకుల మధ్య బలమైన బంధం ఏర్పడింది. ఆ బంధం గత పదకొండేళ్ల నరేంద్ర మోడీ పాలనలో మరింతగా బలపడింది. అందుకే ఈ మూడు తరగతులకు చెందినవారు ఒకరినొకరు సమర్థించుకోవడం రివాజుగా మారింది. తాజా అంశం వాటిలో ఒకటి మాత్రమే! అదానీ సెకీ కుంభకోణం గురించి ఒకసారి గుర్తు తెచ్చుకున్నా ఈ విషయం అర్థం అవుతుంది. అదానీ గ్రూపు కార్పొరేట్లు, సెకీ, రాష్ట్ర విద్యుత్ రంగ ఉన్నతాధికారులు అప్పటి ప్రభుత్వాధినేతతో జరిపిన మంతనాలు, వేల కోట్ల రూపాయలు చేతులు మారడం, ఇవన్నీ ఒక్కసారి సినిమా రీల్ మాదిరి తిరుగుతాయి.

# సంఘ సంస్కర్త బంకుపల్లె మల్లయ్యశాస్త్రి

బంకుపల్లె మల్లయ్యశాస్త్రి ప్రముఖ పండితుడు. . రచయిత. ప్రధానంగా సంఘసంస్కర్త. సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన మల్లయ్యశాస్త్రి హైందవ సాంప్రదాయంలో ఉన్న మూఢాచారాలను పూర్తిగా వ్యతిరేకించాడు. స్త్రీ పునర్వివాహము శాస్త్రీయమని అనేక సభలలో వాదించి నిరూపించాడు. స్త్రీ విద్య ఆవశ్యకత గురించి పలు ఉపన్యాసాలు చేశాడు. తన ద్వితీయభార్యకు విద్య నేర్పించి మూడు ప్రబంధాలు, భారత భాగవత పురాణాలను నేర్పించాడు. ఆయన నేర్పిన విద్య, అందించిన ప్రోత్సాహం కారణంగా ఆమె సంగ్రహ రామాయణము, మరికొన్ని గ్రంథాలను రచించ గలిగింది. రజస్వలానంతర పురుష సంయోగార్హ కాలమే స్త్రీలకు వివాహకాలం అన్న సిద్ధాంతాన్ని ప్రకటించాడు. స్త్రీ పునర్వివాహము పూర్వాచారము కాకపోయినప్పటికి శాస్త్రీయము కాబట్టి ఆచరణీయమని వాదించాడు. సతీ శాసనము వచ్చిన తర్వాత పునర్వివాహము అవశ్యకత కలిగినదని వాదించి పత్రికలలో చర్చ కొనసాగించాడు. శారదా చట్టం ప్రతిపాదించిన కాలంలో ఆ చట్టానికి అనుకూలంగా మద్రాసు మొదలైన పలు ప్రాంతాలలో పలు సభలలో చర్చలు చేసి పండితులతో రజస్వలానంతర వివాహమే శాస్త్రీయమని అంగీకరింప చేశాడు. మల్లయ్య శాస్త్రి కుమార్తె కృష్ణవేణమ్మను శతావధాని వేదుల సత్యనారాయణశాస్త్రికి ఇచ్చి పునర్వివాహం చేశాడు. తన రెండవ భార్యవలన కలిగిన ప్రథమ కుమారుని జనన సమయంలో వారి ఆచారం ప్రకారం నల్లమేకను శక్తికి బలి ఇవ్వవలసి ఉండగా, ఆ ఆచారాన్ని విసర్జించాడు. శాఖాంతర వివాహం చేసి ఆకాలంలో ఆదర్శంగా నిలిచాడు. అస్పృశ్యత వ్యతిరేకంగా ఆంధ్రపత్రిక, త్రిలింగ పత్రికలలో వ్యాసాలు రాశాడు. మద్రాసు, నెల్లూరు, గుంటూరు, గోదావరి, కృష్ణ, విశాఖపట్నం, గంజాం మండలాలలో తిరిగి అస్పృశ్యతా ప్రచారం చేశాడు. శూద్రులను తన ఇంటికి పిలిచి వారితో పాటు భోజనము చేసేవాడు. అప్పారావు అనే ఒక బ్రాహ్మణేతరుడిని తన ఇంటిలోనే ఉంచుకుని తన కుమారులతో పాటుగా చదువు సంధ్యలు చెప్పాడు. ఆయన ఆంధ్రపత్రిక, భారతి పత్రికలద్వారా ధర్మశాస్త్రములను పరిశీలించి అందలి విషయాలను సప్రమాణకంగా ప్రకటించేవాడు. మల్లయ్యశాస్త్రి 1876వ సంవత్సరం ఏప్రిల్ 29వ తేదీ ధాత నామ సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమి నాడు పునర్వసు నక్షత్రము, తులాలగ్నములో గంజాం జిల్లా సింగుపురం గ్రామంలో తన మాతామహుని ఇంటిలో జన్మించాడు. స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలానికి చెందిన ఉర్లాం గ్రామం. ఆయన తల్లిదండ్రులు సూరమ్మ, గంగన్న. ఆయనది కృష్ణ యజుశ్శాఖ, ఆపస్తంబ సూత్రుడు, భారద్వాజ గోత్రుడు. మల్లయ్యశాస్త్రి తన ఐదవ యేట తన తండ్రివద్ద వేదాధ్యయనము ప్రారంభించాడు. తరువాత ఉర్లాం జమీందారు కందుకూరి బసవరాజు ఆస్థాన పండితుడైన భళ్లమూడి లక్ష్మణ శాస్త్రి వద్ద సంస్కృతము నేర్చుకున్నాడు. తన పదహారవ యేడు వచ్చే సమయానికి పంచ.కావ్యాలు పూర్తిగా చదివాడు. తరువాత పర్లాకిమిడి రాజా వారి సంస్కృత కళాశాలలో చేరి అక్కడ భళ్లమూడి వెంకటశాస్త్రి వద్ద శృంగార నైషధము, అభిజ్ఞాన శాకుంతలము చదివాడు. తరువాత పరవస్తు రంగాచార్యుల వద్ద సిద్ధాంత కౌముది పూర్తి చేశాడు. కూరెళ్ల సూర్యనారాయణశాస్త్రి వద్ద తర్కశాస్త్రము చదువు కున్నాడు. పోకల సింహాచలం వద్ద సంగీతము నేర్చుకున్నాడు. బంకుపల్లి కామశాస్త్రి వద్ద మంత్ర శాస్త్రాన్ని అభ్యసించాడు. భళ్లమూడి దక్షిణామూర్తి శాస్త్రి వద్ద పంచదశ ప్రకరణములు, గీతాభాష్యము చదువు కున్నాడు. శ్రీకూర్మం సంస్కృత పాఠశాల పండితుడైన నౌడూరి వెంకటశాస్త్రి వద్ద మనోరమ, శబ్దరత్నములు, పారిభాషేందు శేఖరము చదివాడు. గిడుగు రామమూర్తి పంతులు వద్ద ఇంగ్లీషు చదివాడు. మంత్రశాస్త్ర విద్యలో తన సహాధ్యాయి అయిన గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద వేదాంత, మీమాంస శాస్త్రాలను నేర్చుకున్నాడు. నీలమణి పాణిగ్రాహి వద్ద సూర్యసిద్ధాంత దర్పణాలను చదివి దృక్సిద్ధ పంచాంగాలను ఐదారు సంవత్సరాలు వెలువరించాడు. మల్లయ్యశాస్త్రి తన 21వ యేట శ్రీకాకుళం హైస్కూలులో తెలుగు పండిత పదవికి 18మంది పండితులతో పోటీపడి ప్రథముడిగా నెగ్గి ఆ ఉద్యోగాన్ని సంపాదించు కున్నాడు. అక్కడ రెండు సంవత్సరాలు పనిచేశాడు. తర్వాత కొంతకాలం లుకలాం గ్రామంలో కన్నేపల్లి రామావధాని కుమారులకు సంస్కృతం బోధించాడు. ఆ తర్వాత పర్లాకిమిడి రాజా వారి ఇంగ్లీషు కళాశాలలో తెలుగు పండిత పదవిని చేపట్టాడు. బరంపురం సిటీ కాలేజీలో కూడా సంస్కృతాంధ్ర పండితుడిగా కొంతకాలం పనిచేశాడు.1912లో కలకత్తా సంస్కృత విద్యా పీఠంలో పరీక్ష ఉత్తీర్ణుడై కావ్యతీర్థ బిరుదాన్ని పొందాడు. సంస్కృతంలో సీతా కళ్యాణము, జానకీ వహ్ని ప్రవేశము అనే పురాణ హరికథలుగా వ్రాసినందుకు సంస్థానం రాజు "పురాణ వాచస్పతి" అనే బిరుదును ప్రదానం చేశాడు. ఆంధ్ర విద్యారణ్య, విద్యారత్న బిరుదులు పొందాడు. ఆయన కాశీయాత్రను ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఖరగ్‌పూర్ వద్ద 1947, సెప్టెంబరు 26న తనువు చాలించాడు.

# గర్భ నిరోధక పద్ధతులు- ఆరోగ్యం

మహిళా ఆరోగ్యం, శ్రేయస్సు కాపాడడంలో గర్భ నిరోధక పద్ధతులు బహుళ ప్రచారం పొందాయి. ప్రపంచవ్యాప్తంగా జనాభా నియంత్రణకు గర్భ నిరోధక పద్ధతులు వరంగా మారాయి. ఎంత మంది పిల్లలను కనాలి, ఎప్పుడు కనాలి లాంటి నిర్ణయాలు తీసుకొని గర్భనిరోధక పద్ధతులను అవలంబిస్తూ కుటుంబాలు ఎదగడం చూస్తున్నాం. "ఇద్దరు పిల్లలే ముద్దు" అనే నినాదం నుంచి నేడు "ఒక్కరు లేదా అసలే వద్దు (వన్ ఆర్ నన్)" నినాదాన్ని వెంటేసుకొని గర్భ నిరోధక మార్గాలను పాటిస్తూ ఒక్కరే సంతానాన్ని కనడం వరకు పరిస్థితి వచ్చింది. నేడు అందుబాటులో ఉన్న గర్భ నిరోధక పద్ధతులు, యువతలో లైంగిక – పునరుత్పత్తి ఆరోగ్యాలపై సమాచారంతో కూడిన ఎంపిక పట్ల సాధారణ ప్రజలకు అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 26 సెప్టెంబర్ రోజు "ప్రపంచ గర్భ నిరోధక దినోత్సవం (వరల్డ్ కాంట్రసెప్టివ్ డే)" పాటించడం 2007 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచ గర్భ నిరోధక దినం–2025 ఇతివృత్తంగా "అవాంతరాలను ఛేదించడం, వారసులను నిర్మించడం – అందరి ముంగిట గర్భ నిరోధక పద్ధతులు" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పించడం జరుగుతోంది. ప్రజారోగ్య సిబ్బంది, ఎన్‌జిఓ సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో గర్భ నిరోధక పద్ధతుల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలి. గర్భ నిరోధక పద్ధతులతో మహిళా సాధికారత, పరిపూర్ణ ఆరోగ్య సురక్ష, కెరీర్ అభివృద్ధి, కుటుంబ ఆరోగ్యం, మహిళా హక్కుల పరిరక్షణ, లింగ సమానత్వ సాధన లాంటి ప్రయోజనాలు కూడా కలుగుతున్నాయి. నేడు పలు రకాల గర్భ నిరోధక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. ఇంప్లాంట్లు, గర్భాశయ పరికరాలు (ఐయూడిలు), స్టెరిలైజేషన్ వంటి గర్భ నిరోధక పద్ధతులు పాటించడం కొనసాగుతున్నది. గర్భ నిరోధక మాత్రలు, ఇంజెక్షన్లు, ప్యాచ్‌లు, వాసెక్టమీ, కండోమ్‌లు, యోని రింగులు వంటి పద్ధతులను కూడా పాటిస్తున్నారు. ప్రణాళిక చేయని గర్భాలను తగ్గించడం, తమ కెరీర్‌ను బట్టి నిర్ణయాలు తీసుకోవడం, లింగ సమానత్వ సాధన, మహిళ లైంగిక ఆరోగ్యాన్ని బట్టి గర్భం దాల్చడం, గర్భ నిరోధక పద్ధతులను ప్రచారం చేయడం లాంటి లక్ష్యాలను ఈ వేదికగా వివరిస్తారు. అన్ని వయస్సుల వారికి, అన్ని వర్గాల ప్రజలకు, ఆడ మగ వర్గాలకు, కుటుంబ నేపథ్యాలకు తావులేకుండా అందరికీ గర్భ నిరోధక పద్ధతులు, లైంగిక ఆరోగ్యాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతున్నది. యుక్త వయస్సు వచ్చిన తర్వాత గర్భం దాల్చడం, ఇద్దరు పిల్లల మధ్య 3 లేదా అంత కన్న ఎక్కువ సంవత్సరాలు ఉండే విధంగా చూసుకోవడం, ఎందరు పిల్లల్ని కనాలి అనే విషయంలో నిర్ణయం తీసుకొని తగు రీతిలో గర్భ నిరోధక పద్ధతులను పాటించడం విధిగా జరగాలి. గర్భ నిరోధక పద్ధతుల అమలు వ్యక్తులు, కుటుంబాలు, పౌర సమాజం పట్ల పలు రకాలుగా ప్రభావాన్ని చూపుతున్నాయి. కుటుంబ నియంత్రణ అమలులో గర్భ నిరోధక పద్ధతులను ప్రభుత్వాలు పలు విధాలుగా ప్రచారం చేయడం, సఫలం కావడం, ప్రపంచ స్థాయిలో జనాభా నియంత్రణ జరగడం చూసాం, నేటికీ చూస్తూనే ఉన్నాం. గర్భ నిరోధక పద్ధతులతో మాతాశిశు ఆరోగ్యం, ప్రణాళిక చేయని గర్భం దాల్చడాన్ని నిరోధించడం, మహిళ ఆరోగ్యానికి పట్టం కట్టడం లాంటి ప్రయోజనాలు ఒనగూడు తున్నాయి. గర్భ నిరోధక పద్ధతుల ద్వారా మహిళా లోకం ఆరోగ్యాన్ని పొందుతూ శక్తివంతం కావడం జరుగుతున్నది.

# ప్రభుత్వ అనుమతులు పాటించినటువంటి ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి





**బద్వేల్, గోపవరం ఎంఈఓ లకు వినతి పత్రం ఇచ్చిన డివైఎఫ్ఐ నాయకత్వం.**

**దసరా సెలవులలో తరగతులు నిర్వహిస్తే ప్రత్యక్ష ఆందోళన చేపడుతాం.**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని**

**బద్వేల్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం దసరా సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు గురువారం బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గోపవరం విద్యాశాఖ అధికారి గారికి అలాగే బద్వేల్ మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... ఈనెల 21 తేదీ నుండి అక్టోబర్ 2.వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులు ఇవ్వడం జరిగింది రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు దసరా హాలిడేస్ ఇవ్వడం జరిగింది అలాగే కడప జిల్లా విద్యాశాఖ అధికారి కూడా దసరా సెలవులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది అయితే బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం అధికారులు ఇచ్చినటువంటి ఆదేశాలను తుంగలోకి తొక్కి వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ యధావిధిగా దసరా సెలవులు ఇవ్వకుండా క్లాసులు నిర్వహిస్తున్నారని అలాంటి వారి పైన జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఒకపక్క జిల్లా విద్యాశాఖ అధికారి దసరా సెలవులలో తరగతులు నిర్వహిస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం తరగతులు నిర్వహించడం దారుణమన్నారు ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి బద్వేల్ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు స్పెషల్ క్లాసులు పేరుతో పాఠశాలలో నడుపుతున్నటువంటి పాఠశాలలో గుర్తింపు రద్దు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు పాటించినటువంటి ప్రైవేట్ స్కూల్స్ పర్మిషన్ రద్దు చేయాలని వారు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వ యాజమాన్యం ఆలోచించి ప్రభుత్వ ఆదేశాలు పాటించి పిల్లలకు దసరా హాలిడేస్ ఇవ్వాలని లేకపోతే డివైఎఫ్ఐ మరియు కొన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని ప్రత్యక్ష ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఎస్కే ఆదిల్ రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి పట్టణ నాయకులు నరసింహ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటి కి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ చేయాలని ఆర్డిఓ కి అఖిల భారత రైతు కూలి సంఘం వినతి

**గుంతకల్లు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ఆర్ డి టి కి. ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రామాంజ నేయులు ఆధ్వర్యంలో గురువారం ఆర్డిఓ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రామాంజనే యులు మాట్లాడుతూ పేద ప్రజల కల్పతరువు, పేదల పాలిటీ పెన్నిధి, పేద ప్రజలను విద్యా,వైద్య ఆర్థిక సామాజిక రంగాలలో ముందుకు తెచ్చిన టువంటి సమస్త ఆర్డిటి అని, రైతులకు చెక్ డ్యాములు కట్టించింది, కుల మతాలకు అతీతంగా పేద విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను కడు తూ చదివిస్తుంది,వికలాంగు లకు అన్ని విధాలుగా ఆదుకుంటుందని, పేదల పక్షాన నిలబడి ప్రభుత్వానికి దీటుగా వేల కుటుంబాలకు గృహాలు నిర్మించి ఇచ్చినది ఆర్ డి టి సమస్తాని,3900 గ్రామాలలో ఆర్డిటి సేవలు అందుతున్నా యి.కళ్యాణదుర్గం,కనేకల్, బత్తలపల్లి లో 350 పడకల పైగా హాస్పిటల్ లను కట్టించి ప్రతి ఏడాదికి 8,50,000 వేలం మందికి పైగా వైద్య సేవలను అందిస్తూ, కరువు ప్రాంతంలోనూ అనంతపురం జిల్లా ప్రజలకు 65 సంవత్సరా లుగా మంచి సేవలు అందిస్తు న్నటువంటి ఆర్డిటి సంస్థను ఈరోజు అంధకారంలో ఉన్నటువంటి పార్టీలు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ ను చెయ్యకపోవడం వల్ల అనేకమంది విద్య వైద్య ఉద్యోగాలు కోల్పోయి పరిస్థితి ఏర్పడిందని దీని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ డి టి కీ సంబంధించిన ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం గుంతకల్లు కమిటీ తరపున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తునామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం కసాపురం గ్రామ కమిటీ సభ్యులు ఎం. జక్కన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎం,రాజు, ఎమ్మార్పీఎస్ మండల ప్రచార కార్యదర్శి మంజునాథ్, మండల అధ్యక్షులు బాలాంజనేయులు, అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు బి.నారాయణ, తిక్కస్వామి,అంజి తదితరులు పాల్గొన్నారు.



# అంకిత భావంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు.

**సెప్టెంబర్ 25 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** మెగా డీఎస్సీ నియామకాలతో నిరుద్యోగ యువతలో హర్షం పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ పట్టాభి వీఆర్సీ సెంటర్లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వ ఏర్పడిన అనంతరం కేవలం 15 నెలలోనే 16,347 మంది డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలను అందించి చరిత్ర సృష్టించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని, విజనరి నాయకుడు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లు అంకితభావంతో పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక వి ఆర్ కళాశాల సెంటర్లో తెలుగుదేశం పార్టీ యువ నేత కృష్ణ యాదవ్ నేతృత్వంలో మెగా డీఎస్సీ నియామక పత్రాలు అందించిన సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం నిరుద్యోగుల్లో, మహిళల్లో, అన్ని వర్గాల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయన్నారు ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అలాగే నిరుద్యోగ యువతకు డీఎస్సీ ప్రకటించి నియామకాలు చేపట్టిన ఏకైక ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు గడిచిన 16 నెలల్లో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తు ముందుకు సాగుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నాడు




నేడు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, గోడలకు బెంచీలకు రంగులు కొట్టి ఏదో సాధించామని చెప్పుకున్నారని పట్టాభి ఆరోపించారు. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగ యువతను జగన్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందన్నారు. నేడు విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని చెప్పుకొచ్చారు.

## కూటమి ప్రభుత్వం..అక్రమ అరెస్టుల్లో ఫస్ట్..అభివృద్ధి, సంక్షేమంలో లాస్ట్..

**సెప్టెంబర్ 25 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** కోవూరు మండల వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ లోని ఐదు మండలాల కన్వీనర్లు, వైసీపీ సీనియర్ నాయకులు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంస్థల సభ్యులు మాజీ చైర్మన్ వీరి చలపతిరావు గారి అరెస్టును ఖండిస్తూ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.. నెల్లూరు జిల్లాలో పరిణామాలు చూస్తే ఈ జిల్లాకు ఏమైంది అర్థం కావట్లేదని రాజకీయ కక్షలు పెట్టుకొని ఒకే వైసీపీ పార్టీని టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని తెలిపారు. ఒక ఎస్సీ నాయకుడు జిల్లా స్థాయిలో ఎదుగుతున్న వీరి చలపతిరావు గారిని చూసి ఓర్వలేక ఎప్పుడో జరిగిన కేసులను వెలికి తీసి అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అని తెలిపారు.. కూటమి ప్రభుత్వంలో రైతులు అన్ని విధాల నష్టపోతున్నారని దాని పక్కదోవ పట్టించేందుకు ఈ అక్రమ అరెస్టులు జరుగుతున్నాయని తెలిపారు..ఈరోజు మీరు అధికారంలో ఉన్నారని విర్రవీగడం కరెక్ట్ కాదని అన్నారు, ఎప్పటికీ ఒకే ప్రభుత్వం అధికారంలో ఉండదని అది ఓటమి నాయకులు గుర్తించుకోవాలని హెచ్చరించారు. ఇకనైనా తప్పుడు కేసులు పెట్టడం పక్కనపెట్టి కోవూరు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు.



## ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ ను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**డాక్టర్ బి.మల్లేష్ ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి**



**బద్వేల్ సెప్టెంబరు 25 (ప్రజా జ్యోతి న్యూస్)** మున్సిపల్ కమిషనర్ ఏర్పాటుచేసిన శ్రమదానం క్రింద బాలుర ఉన్నత పాఠశాల సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు స్వచ్ఛత కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి మల్లేష్ పాల్గొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని నీటి నిల్వ ఉండకుండా చూసుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన దోమలు మరియు నీటి ద్వారా వచ్చు అంటువ్యాధులైన డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా మరియు నీళ్ల విరోచనాలు టైఫాయిడ్ జ్వరాలు నివారించవచ్చునని ఆయన తెలిపారు ఆనంతరము, స్థానిక సత్యదేవ్ ప్రైవేట్ హాస్పిటల్ నందు సందర్శించి అనంతము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోట్టి గారి పల్లె నందు సబ్ డిస్టిక్ట్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిపి పి.సి.పి ఎన్ డి టీ యాక్ట్ పై సిబ్బందికి సరైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఆడైనా మగైనా ఇద్దరు సమానులని లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ నందు జరిగినట్లయితే ప్రోత్సహించిన వారికి మరియు లింగ నిర్ధారణ తెలియజేసిన డాక్టర్లకు జరిమానా విధించబడునని,పై అధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జై వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య, బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ టి నరసింహారెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి హెల్త్ సూపర్వైజర్ శివరాం రెడ్డి,,కె వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ శ్రీరాములయ్య జనార్ధన వెంకటసుబ్బయ్య, ఏ ఎన్ యం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ సి టి ఓ విజయ్ కుమార్ , అటెండర్ జిలాన్ అవినీతి అక్రమాలపై రేపు నె లేదు ఒకటిన విచారణ

**గుంతకల్లు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** గుంతకల్లు పట్టణంలో కమర్షియల్ టాక్స్ ఆఫీసులో పనిచేయుచున్న ఏ సి టి ఓ విజయ్ కుమార్,అటెండర్ జిలాన్ వీరు ఇద్దరు కలిసి అయ్యప్ప ఫైర్ వర్క్స్ ,బట్టల దుకాణాలు,మంచి నూనె వ్యాపారస్తులు,,బంగారు వ్యాపారస్తులు,ఎరువుల దుకాణాలు,మందులు ఏజెన్సీలు మార్వాడీలు నిర్వహిస్తున్న హెూల్ సేల్ వ్యాపారస్తుల నుండి నెలవారి మామూలు,ఆఫీసులో పని కోసం వచ్చిన వారి నుండి ఒప్పందాలు చేసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి కోట్లాది రూపాయలు గండి కొట్టడం జరుగుతున్నదని అందుకు వీరి మీద విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో 16/9/2025 తేదీన గుంతకల్లు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ సిటిఓ కి మెమోరాండం ను ఇవ్వడం జరిగినది.అందుకు వారు జిల్లా జాయింట్ కమిషనర్ (జెసి ) కి మేము ఇచ్చిన ఫిర్యాదును పంపించడంతో వారు వెంటనే స్పందించి ఏసీటీవో విజయ్ కుమార్ అటెండర్ జిలాన్ పైన వచ్చిన అవినీతి ఆరోపణల మీద విచారణ జరపమని 1/10/2025 తేదీన ఉదయం 10:30 నుండి సాయంకాలం 5 గంటల వరకు వారి కార్యాల యంలో సి టి ఓ విచారణ జరపాలని ఆదేశించడం జరిగినది.ఈ విషయాన్ని వ్యాపార స్తులందరూ గమనించి ఎవరైతే ఏ సి టి ఓ విజయ్ కుమార్,అటెండర్ జిలాన్ చేత డబ్బులు డిమాండ్ చేస్తూ వేధింపులకు గురికాబడినారో వారందరూ ఒకటో తారీఖున వారికి జరిగిన అన్యాయం,వేధింపుల మీద ఫిర్యాదు చేయాలని కోరుచున్నాము.ఫిర్యాదులు చేసిన వ్యాపారస్తులను భవిష్యత్తులో కమర్షియల్ టాక్స్ అధికారులు వేధింపు లకు గురి చేస్తే వ్యాపారస్తుల పక్షాన సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమా లు చేపట్టి వ్యాపారస్తులకు అండగా నిలబడి పోరాడుతా మని తెలుపుతూ ధైర్యంగా అవినీతి అధికారుల మీద ఫిర్యాదు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ తెలిపారు.

## స్వచ్ఛభారత్ ప్రతి ఒక్కరి సంకల్పం కావాలి



**సెప్టెంబర్ 25 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బారాషహీద్ దర్గా ప్రాంగణంలో స్వచ్ఛత హి సేవ పరిసరాలను శుభ్రం చేసిన కలెక్టర్, కమిషనర్, ఉద్యోగులు స్వచ్ఛ భారత్ ప్రతిఒక్కరి సంకల్పంగా మారాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. గురువారం ఉదయం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో నెల్లూరు నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, మున్సిపల్ కమిషనర్ నందన్, కార్పొరేషన్ ఉద్యోగులు, సచివాలయాల సిబ్బంది, పారిశుధ్య కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. దర్గా ప్రాంగణమంతా కలియ తిరుగుతూ చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను శుభ్రం చేసిన కలెక్టర్ ప్రతిఒక్కరిలో స్వచ్ఛభారత్ స్ఫూర్తి నింపారు. స్వర్ణాల చెరువు ప్రాంతంలో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారంలో ఒకరోజు ఒక గంటసేపు మన పరిసరాలను ప్రతిఒక్కరూ శుభ్రం చేసుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంగా చెప్పారు. కేవలం మన ఇల్లు శుభ్రంగా ఉండడమే కాదు మన చుట్టూ ఉన్న పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం మనందరి కర్తవ్యంగా ఉద్బోదించారు. స్వచ్ఛత అనే మన మనసులో నుంచి రావాలని, ప్రతిఒక్కరూ సంకల్పంతో ముందడుగు వేస్తే స్వచ్ఛభారత్ సాకారమవుతుందన్నారు. పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతున్న బారాషహీద్ దర్గాలో పారిశుద్ధ్య నిర్వహణకు మున్సిపల్ కార్పొరేషన్ ఒక యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలందరూ కూడా దర్గాను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సమాజహితం కోసం ప్రతిఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు, ఎన్‌సిసి విద్యార్థులు కూడా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కనకాద్రి, కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా నవీకరణ పారదర్శకంగా నిరంతరంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.



**సెప్టెంబర్ 25 : నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** గురువారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6 లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6 లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయ్ కుమార్, టిడిపి - రసూల్, వై ఎస్ ఆర్ సి పి - వెంకట శేషయ్య, కాంగ్రెస్ - బాల సుధాకర్ , బీఎస్పీ - శ్రీరామ్ తదితరులు హాజరయ్యారు.

# బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి వ్యక్తి బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి





**ముఖ్య అతిథిగా ఆర్.బి.ఐ ఆర్ డి బషీర్**

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 25** బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి వ్యక్తి బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ బషీర్ తెలిపారు. పోలవరం మండలంలోని పాత పట్టిసీమ గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్.బి.ఐ ఆర్ డి బషీర్, ఆర్బీఐ ఎల్డిఓ నవీన్, కెనరా బ్యాంక్ డీజిఎం మాధవరావు, ఎస్బిఐ డీజీఎం పంకజ్ కుమార్, ఆర్ఎం రమేష్ నాయుడు పాల్గొన్నారు. అనంతరం ఆర్బిఆర్బి బషీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతాలను సమయానికి రీ, కేవైసీ చేయించుకోవాలని, తద్వారా లావాదేవీలలో ఎటువంటి అంతరాయం లేకుండా సులభంగా సేవలు పొందవచ్చని సూచించారు.సామాజిక భద్రతా పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి ఎం జె జె వై ), ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పి ఎం ఎస్ బి వై), అటల్ పెన్షన్ యోజన(ఏపీ వై) గురించి వివరించారు. గ్రామ ప్రజలు ఈ పథకాలపై ప్రశ్నలు అడగగా, అధికారులు వాటి ప్రయోజనాలను, చేరిక విధానాన్ని వివరించారు. దీంతో గ్రామస్థులకు సమయాన్ని, ఖర్చును ఆదా చేసుకోవచ్చని వివరించారు. గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత కేవలం వ్యక్తిగత ప్రయోజనానికి మాత్రమే కాకుండా, కుటుంబం మరియు సమాజ అభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలియజేసి, అందరూ డిజిటల్ బ్యాంకింగ్, భద్రతా చర్యలు మరియు ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూటాల కెనరా బ్యాంక్ మేనేజర్ కే శ్రీకాంత్, వి ఓ ఏ లు, గ్రామస్థాయిలోని స్వయంసహాయక సంఘాల మహిళలు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగరాజు, పోలవరం ఎస్బిఐ మేనేజర్ రవికుమార్, పట్టిసీమ సర్పంచ్ శ్రీరామ్ మూర్తి ఏపీఎం జేమ్స్, వ్యవసాయ అధికారి కె. రాంబాబు, పాత పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని. రాంబాబు, గూటాల నరసింహ స్వామి ఆలయ చైర్మన్ ఏ. వెంకటేశ్వరరావు, జల్లేపల్లి. శివరామకృష్ణ, గూటాల సర్పంచ్ శ్రీనివాసరావు, మైగాపుల దుర్గాప్రసాద్, నునకాని. ధర్మేంద్ర, జిల్లా కోఆర్డినేటర్స్ అనిల్, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ రవీంద్ర దుర్గా, చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

# ?ప్రభుత్వం తక్షణమే ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలి:

**ఏపీజీఈఏ ?డిమాండ్**




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 25** (ఏలూరు జిల్లా): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు తక్షణమే 12వ పీఆర్సీ( పిఆర్సి - పే రివిజన్ కమిషన్)) కమిషన్‌ను నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) డిమాండ్ చేసింది. ఏలూరు జిల్లాలోని పోలవరం మండలం పట్టిసీమ లో ఏపీజీఈఏ రాష్ట్ర పిలుపులో భాగంగా నిర్వహించిన "రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం" కార్యక్రమంలో ఈ డిమాండ్‌ను వెల్లడించారు. ?ఈ సందర్భంగా ఏపీజీఈఏ జిల్లాఏలూరు అధ్యక్షులు ఎన్ ఎస్ వి రామకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 15 పీఆర్సీలు ఇవ్వాల్సి ఉన్నా, కేవలం 11 పీఆర్సీలు మాత్రమే విడుదల చేయడం అన్యాయమని అన్నారు. కనీసం 12వ పీఆర్సీకి కూడా కమిషన్ నియమించకపోవడం ఆందోళన కరమని, ఈ విషయంలో ఏపీజీఈఏ ఉద్యోగుల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. అలాగే, ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ. 25 వేల కోట్లను వెంటనే విడుదల చేయడానికి తగిన కార్యాచరణ ప్రకటించాలని ఆయన కోరారు. ?ప్రధాన డిమాండ్లు: ?సచివాలయ ఉద్యోగులకు రక్షణ: సచివాలయ ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని పోలవరం యూనిట్ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు కోరారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఏఎన్ఎంపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ?పెండింగ్ బకాయిల చెల్లింపు: ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి వెంటనే చర్చలు జరపాలని జ కోరారు. పెండింగ్‌లో ఉన్న డి.ఏ. బకాయిలను విడుదల చేయాలని పోలవరం యూనిట్ తాలూకా శాఖ కార్యదర్శి యు. రాజారావు డిమాండ్ చేశారు. ఇతర డిమాండ్లు: ఆర్టీసీ ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్‌ను అమలు చేయాలి. ?ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి. ?వైద్య, ఆరోగ్య రంగాల ఉద్యోగులకు చెల్లించాల్సిన అలవెన్సులు వెంటనే విడుదల చేసి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి. ?ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్. సూర్యనారాయణ, రూపొందించిన పీఆర్సీ విధానం, ఏపీజీఈఏ వైఖరి, అలాగే ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 25 వేల కోట్ల చెల్లింపుల గురించిన వీడియోలను ప్రదర్శించారు. సమావేశానికి పోలవరం తాలూకా శాఖ అధ్యక్షులు సీనియర్ కామ్రేడ్ ఎం. వెంకటేశ్వరరావు, అధ్యక్షతవహించగా సమావేశం అనంతరం పోలవరం తాలూకా శాఖ నాయకులు ఏఓ సిహెచ్. శ్రీనివాస్ బాబు, వందన, సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలోపోలవరం మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సోలార్ వినియోగించుకోండి ...విద్యుత్ బిల్లులు తగ్గించుకోండి

- ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన తో బహుళ ప్రయోజనాలు
- ప్రతీ ఒక్క గృహ వినియోగదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** సోలార్ వినియోగించుకోండి ,విద్యుత్ బిల్లులు తగ్గించుకోండి అంటూ కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ అవగాహన కల్పించారు.పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో ఆర్.కె సోలార్ టెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈయనతో పాటు ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ.ఈ సుధీర్ మాట్లాడుతూ సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ కర్బన ఉద్గారాలను తగ్గించడానికి ఈ పథకం దోహదపడుతుందన్నారు.ఒక్కసారి పెట్టుబడి తో వినియోగదారుడు 20 ఏళ్ల వరకు ఇంటికి అవసరమైన విద్యుత్ ను ఈ పథకం ద్వారా పొందవచ్చు నన్నారు. మిగులు విద్యుత్ ను విద్యుత్ సంస్థకు విక్రయించుకోవచ్చునని తెలిపారు. సోలార్ ఏర్పాటు చేసుకుంటే 1 కేవీ కి రూ.30 వేలు సబ్సిడీ , 2 కేవీ కి రూ. 60 వేలు , 3 కేవీ కి రూ.78 వేలు సబ్సిడీ కేంద్రం ద్వారా పొందవచ్చునన్నారు .సబ్సిడీ మినహాయించి మిగతా డబ్బుకు బ్యాంక్ లలో ఈ.ఎం. ఐ పద్ధతిలో చెల్లించు కోవచ్చు నన్నారు.అనంతరం పిసిని చంద్రమోహన్ , చిగిలపల్లి రామ్మోహన్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులకు ప్రత్యామ్నాయంగా జీరో విద్యుత్ బిల్లు పొందే అవకాశం ఉండేలా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని అమలులోకి తీసుకురావడం ఒక మంచి విషయమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది వినియోగదారులు లబ్ది పొందుతున్నారని తెలిపారు. ఆర్. కె సోలార్ టెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో సోలార్ ఏర్పాటు చేసుకున్నా వారికి ఎటువంటి ఇంస్టాలేషన్ రుసుము ఉండదని తెలిపారు. ఈ సంస్థ వారు 25 సంవత్సరాల సోలార్ ప్యానెల్ వారెంటీ ,7 సంవత్సరాల ఇన్వెంటర్ వారంటీ తో పాటు 5 సంవత్సరాల వరకు ఉచిత సర్వీస్ అందించనున్నారని తెలిపారు. వీటితో పాటు వర్చువల్ నెట్ మీటరింగ్ పద్ధతిని కూడా వీరు అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు.ప్రతీ ఒక్క గృహ




వినియోగదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, ఎంపిడిఓ వాసుదేవ రావు ,ఈ. ఓ మోహన్ బాబు , ఏ.పి.ఓ శ్రీనివాస రావు , ఏపిఎం ఆర్ మూర్తి ,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## చీపురు పట్టి శ్రమదానం చేసిన కలెక్టర్


**బాపట్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల ఆరోగ్యానికి పరిసరాల పరిశుభ్రతే పునాది అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. గురువారం చీరాలలో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని శ్రమదానం చేశారు.నెహ్రూ కూరగాయల మార్కెట్ నుంచి క్లాక్ టవర్ వరకు రోడ్లను శుభ్రపరుస్తూన్నా కార్యక్రమంలో కలెక్టర్ చీపురు పట్టి శుభ్రపరుస్తు ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగామా, ప్రతి ఇంటి చుట్టూ, ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచితేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు.పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని, ప్రతి ఒక్కరూ చెట్లు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానుకుని వస్త్ర సంచులు వినియోగించాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ షాపులను తనిఖీ చేసి ప్లాస్టిక్ వినియోగంపై వ్యాపారులను ప్రశ్నించారు.క్లాక్ టవర్ కూడలిలో జరిగిన మానవహారంలో పాల్గొన్న కలెక్టర్, అక్కడి ప్రజలకు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, తహసిల్దార్





గోపికృష్ణ, రెవిన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుంతకల్లు మండలం ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):**మద్దికేర గ్రామస్తులు మాజీ ఎంపీపీ జమేదారు నీలకంఠ రాయుడు ఆహ్వానం మేరకు గుంతకల్లు పట్టణం, ఏబి ఫంక్షన్ హాల్ లో రాయుడు కుమారుడి వివాహానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నవ దంపతులు హర్షవర్ధన్ రాయుడు ు సాయి హర్షిత లను ఆశీర్వదించిన గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముక్కన్నగారి గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్న చౌదరి, సొసైటీ చైర్మన్ తలారి మస్తానప్ప, చిప్పగిరి ప్రతాప్, నందీశ్వర్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఏక్ దిన్ - ఏక్ గంట - ఎక్ సాత్ అనే శ్లోగన్ తో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

**ఎంపీడీవో జి. మణికుమారీ**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 25** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఏక్ దిన్ - ఏక్ గంట - ఎక్ సాత్ అనే శ్లోగన్ తో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సుంకర. వెంకట రెడ్డి, శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ, ప్రతిరోజు ఒక గంట పరిసరాల పరిశుభ్రత పై సమయం కేటాయించి నట్లయితే ఆ పరిసరాలు, ఆఫీసులు పరిశుభ్రంగా ఉండటానికి అవకాశం ఉంటుందని తద్వారా ఆ ప్రదేశంలో నివసిస్తున్న ప్రజలు ఆరోగ్యంగా మరియు ఆనందంగా ఉంటారని తెలియజే యడమైనది. ఈ స్వచ్ఛత హి సేవ కార్యక్రమం మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామపంచాయతీల నందు అక్టోబర్ 2 వరకు ఘనంగా నిర్వహించాలని ఎం.పీ.డీ.వో జి. మణికుమారీ, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ బాబు, డిప్యూటీ ఎం.పీ.డీ.వో ఎల్. రవికుమార్, ఎన్.ఆర్.ఈ.జీఎస్ ఏ. పి. ఓ. వెంకటేశ్వరరావు, మరియు మండల కార్యాలయ సిబ్బంది అందరు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా ప్రతీ ఒక్కరి లక్ష్యం కావాలి

**- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు**




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రా ప్రతీ ఒక్కరి లక్ష్యం కావాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక నెహ్రూ పార్క్ ఆవరణంలో పంచాయతీ ఈ. ఓ కింతలి మోహన్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంగణం అంతా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి , మందు సీసాలను ,చెత్తను ఎరవేసి శుభ్రం చేయించారు. పంచాయతీ పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరూ తమ వంతు భాధ్యత వహించాలని ఎంపిడిఓ తెలిపారు.ఎప్పటికప్పుడు తమ చుట్టూ ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ ,స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ,,డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ,ఎంపీటీసీ 2 అనకాపల్లి వాణి,దండా మురళీ , దండా రవి ,రిటైర్డ్ ఉపాద్యాయులు కోరుకొండ విజయ్ కుమార్ ,గిడిజాల భాస్కర రావు ,బాల , ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ సిబ్బంది ,పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవలస గ్రామానికి మంచినీటిసమస్య పరిష్కరించాలని అధికారులకు ప్రజలువిజ్ఞప

**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 25. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండలం లో ఎగువ శోభ పంచాయతీ. కొత్తవలస గ్రామానికి సక్రమంగా మంచినీటి సరఫరా కాకపోవడంతో స్థానిక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కరోజు సరఫరా ఉంటే వారం రోజులు మంచినీటి సరఫరా ఉండదని దీంతోఅవస్థలు పడుతూ మంచినీటి కోసం పక్క గ్రామాలకు వెళ్లి అరకోరానీటిని తీసుకొచ్చి తాగుతున్నామని స్థానిక మహిళలు ఆవేదన చెందుతున్నారు.మంచినీటి విభాగం అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని ప్రతిరోజు తగిన సమయానికి నీటి సరఫరాఅయ్యేటట్లు అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీ...

**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...**



అనంతపురం జిల్లా, పామిడి మండలం, గజరంపల్లి గ్రామం. రాయలసీమ కరువు జిల్లాలకు వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ ఆశాకిరణంగా నిలుస్తోంది. ఈరోజు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సాకే గోవింద్ గారు గజరంపల్లి గ్రామంలోని వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీని సందర్శించి, సంస్థ అధినేత పరిమళ జీవానంద రెడ్డి గారిని కలిసారు.సాకే గోవింద్ గారు మాట్లాడుతూ: గుంతకల్ నియోజకవర్గంలో ఎన్నో ఫ్యాక్టరీలు మూతపడడంతో యువత నిరుద్యోగంగా ఇబ్బంది పడుతున్నారు. అలాంటి సమయంలో వేలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న జీవానంద రెడ్డి గారు నిజమైన మార్గదర్శకులు. ప్రస్తుతం 600 మంది మహిళలు, 400 మంది పురుషులు ఆధునిక టెక్నాలజీతో వేలా ది మిషన్లపై పనిచేస్తున్నారు. ప్రతి నెలా కోట్ల రూపాయల జీతాలు ఉద్యోగులకు అందించడం అభినందనీయమైన విషయం. గ్రామాల ప్రజలు మరింతగా ముందుకు వచ్చి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. సాకే గోవింద్ గారు ప్రజలను ఉద్దేశించి, "ఓ ప్రజల్లారా! మీరు ఉద్యోగాల్లో చేరండి, మీ జీవితాలను మార్చుకోండి. వ్యాలీ గ్రీన్ లాంటి పరిశ్రమలు మన రాయలసీమకు ప్రగతి తేవడానికి కదలి రావాలి. ప్రజల శ్రేయస్సు కోసం నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను" అని పిలుపునిచ్చారు...

# పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు ఒక గంట సమయం కేటాయించాలి.





**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి –** ఇన్చార్జ్ ఎంపీడీఓ సత్యప్రసాద్. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ రోజుకి ఒక గంట సమయం కేటాయించాలని కిర్లంపూడి మండలం ఇంచార్జ్ ఎంపీడీఓ సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా కిర్లంపూడి మండలంలో గురువారం అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో"ఏక్ అవర్ ఏక్ దిన్, ఏక్ సాత్" అనే కార్యక్రమంలో భాగంగా 19 గ్రామ పంచాయతీలలో ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొని ఒక గంట శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. కిర్లంపూడి సంత మార్కెట్ యార్డ్ లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీఓ సత్యప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించడమే కాకుండా, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్టీఆర్ రమేష్ బాబు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు, కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చిన్నబాబు, టిడిపి నాయకులు తూము కుమార్, కాళ్ళ వెంకటేష్,గుడాల రాంబాబు, మండల పరిషత్ కార్యాలయం ఎ ఓ,ఎన్.ఎం.కె.జి ప్రసాద్, యు ఆర్ బి ఆచారి, పంచాయతీ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కంచి కామాక్షి ఆలయంలో ఘనంగా శ్రీచక్రార్చన

- పురోహితుల వేద మంత్రోర్చనల మధ్య 108 శ్రీ చక్రాలకు ప్రత్యేక పూజలు
- ప్రతీ ఒక్క మహిళా కార్యక్రమానికి హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలి
- 4 వ రోజు కాత్యాయనీ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం
- కంచి కామాక్షి ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి ఆలయ ప్రాంగణం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నాల్గవ రోజు గురువారం నాడు అమ్మవారు కాత్యాయనీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితులు కూన పులి రామకృష్ణ శర్మ వేద మంత్రోర్చనలతో ప్రతీ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మహిళలు కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఐదవ రోజు మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చే నేపద్యంలో విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం,కంచి కామాక్షి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణం వద్ద వైభవంగా మహా శ్రీచక్రార్చన , కుంకుమ పూజా కార్యక్రమాలు ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ తెలిపారు. 108 మహిళలచే 108 శ్రీ చక్రాలకు శాస్త్రోక్తంగా పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగు తుందన్నారు. సకల సౌభాగ్యాలను ప్రసాదించే దివ్యమైన యంత్రమైన శ్రీచక్ర పూజా కార్యక్రమంలో ప్రతీ ఒక్క మహిళా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.

# వృత్తివిద్యా శిక్షణ మరియు అవగాహన వర్క్ షాప్ వల్ల పేద పిల్లలకు లాభం

జిల్లా జి సి డి ఓసుమతి




**రాయచోటి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి ఆదర్శ పాఠశాల 10, 11 మరియు 12 వ తరగతి విద్యార్థులను వృత్తి విద్యా శిక్షణ పరిశ్రమలలో తాత్కాలిక ఉద్యోగ అనుభవం లో భాగంగా ప్రధానో పాధ్యాయరాలు రేఖ మార్గదర్శకం లో వృతి విద్యా శిక్షకురాలు టి సరిత(ఆటోమోటివ్ విభాగం) ఆధ్వర్యంలో ప్రత్యేకమైన పరిశ్రమను సందర్శించారు. రాయచోటి పట్టణం నందు గల బజాజ్ ఆటో సంస్థ మరియు సర్వీస్ కేంద్రం మరియు యమహాఆటో సంస్థ మరియు సర్వీస్ కేంద్రం నందు పది రోజుల పాటు పిల్లలకు ఆటోమొబైల్, వాహనం సర్వీస్ ల పై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇందులో భాగంగా పిల్లలు వాటిని ఎలా బించాలి మరియు రిపేర్ వర్క్ ఎలా చేయాలి అనే అంశం పై అవగన పొందారు. ఇందులో భాగంగా ఐదవ రోజు జిల్లా జిసిడిఓ బి.సుమతి మరియు జిల్లా వృత్తి విద్యా సమన్వయకర్త లు ఆర్ కమలాకర్ మరియు సి యోగేష్ రెడ్డి సందర్శించారు. ఈ శిక్షణ వలన పిల్లలో కొత్త ్ఞనం,ప్రేరణ, భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టత సొంత కాళ్ళ మీద నిలబడే పరిజ్ఞాన్ని పొందగలరని జిసిడిఓ తెలిపారు.ఇందుకు సహకరించి పిల్లలకు పరిజ్ఞాన్ని తెలిపిన సంస్థ యాజమాన్యాన్ని జిసిడిఓ అభినందించారు. భవిష్యత్తు లో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఇలాగే మీరు సహకరించాలని కోరారు.

# ఈ పంట నమోదును కచ్చితంగా చేయించుకోవాలి

: మండల వ్యవసాయ అధికారి డి బాలత్రిపుర సుందరి.

రైతులకు గన్ని బ్యాగుల్లో ఎటువంటి లోటుపాట్లు రానివ్వం : సొసైటీ అధ్యక్షులు అడ్డాల రాజశేఖర్.



**యలమంచిలి సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి న్యూస్ :** వరి సాగు చేసే రైతులు అందరూ ఈ క్రాప్ లో కచ్చితంగా పంట నమోదు చేసుకోవాలని మండలం వ్యవసాయ అధికారి డి.బాల త్రిపుర సుందరి తెలియజేశారు.యలమంచిలి మండలం మేడపాడు గ్రామంలో రైతు సేవ కేంద్రంలో గురువారం ధాన్యం కొనుగోలు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని తద్వారా మాత్రమే ధాన్యం కొనుగోలు చేయుటకు అవకాశం ఉంటుందని అన్నారు.కేంద్రం ప్రభుత్వం 2025-26 సంవత్సారకనికి నిర్ణయించిన కనీస మద్దతు ధర ధన్యము ఏ రకమునకు క్వింటాల్ కి 2389,ధన్యము సాధారణ రకము క్వింటాల్ కి 2369 రూపాయలు చొప్పున రైతులకు అందుతుందని తెలియచేసారు.ధాన్యం లో తేమ 17% ఉండేలా చూసుకోవాలని, చెడిపోయిన రంగు మారిన, మొలకట్టిన, పురుగుతిన్న ధాన్యం 5%, పరిపక్వము కాని ముడుచుకుపోయిన వంకర తిరిగిన ధన్యము గింజలు 3% ఉంటుందని అన్నారు, తదనంతరం మేడపాడు సొసైటీ ప్రెసిడెంట్ అడ్డాల రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలు తప్పకుండ పాటించాలి అని చూచించారు, ధాన్యం తోలే అన్ని వాహనాలకు జి పి ఎస్ పరికరమును జాతచేసుకోవాలని, గన్ని బ్యాగ్స్ ధాన్యం కొనుగోలు కేంద్రంలలో అందుబాటులో ఉంటాయని కొరత రానివ్వమని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపిటీసి దేగల సూర్యప్రభ, గ్రామ నాయకులు,సొసైటీ సెక్రటరీ, రైతులు, వి ఏ ఏ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**మంచూరు సూర్యనారాయణ రెడ్డికి ఘన స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కమిటీ సభ్యులు**



**బద్వేల్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** దసరా శరన్నవరాత్ర మహోత్సవం సందర్భంగా గురువారం ఉదయం డిసిసి బ్యాంక్ చైర్మన్ మచురు సూర్యనారాయణ రెడ్డి, కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులురెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తో పాటు పలువురు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు కనుమరుల పూటి ప్రసాద్, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు, ట్రెజరర్ భూపాలం నాగరాజా తో పాటు పలువురు కమిటీ సభ్యులు వారికి సాధర్వంగా ఆహ్వానం పలికి వాసవి మాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శాలువతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే బలమైన కుటుంబానికి పునాది

- ప్రతీ ఒక్క మహిళా కాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి
- తాడివలస మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె నవీన్



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** మహిళల ఆరోగ్యమే బలమైన కుటుంబానికి పునాది అని తాడివలస మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె నవీన్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో రాంభజన వీధి కార్యక్రమంలో స్వస్ట్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు బీపీ ,షుగర్ ,కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ,మహిళలు కిశోర బాలికలకు రక్తహీనత గుర్తించే పరీక్షలు ,గర్భిణీ స్త్రీలకు పరీక్షలు , పోషకాహార ఆవశ్యకత , క్షయ నిర్ధారణ పరీక్షలు తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ పలు సూచనలు అందజేశారు.మహిళలు తప్పనిసరిగా కాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు.కాన్సర్ కొరకు భయపడాల్సిన అవసరం లేదని ప్రాధమిక దశలోనే చికిత్స చేయించుకుంటే ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్ జి ఎస్ టి నీ సద్వినియోగం చేసుకోవాలి




**గుంటూరు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రభుత్వం ఇటీవల తగ్గించిన జి ఎస్ టి రెట్ల ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు పట్నం బజార్ సర్కిల్ స్టేట్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ వై.వీ కృష్ణ వేణి తెలిపారు.గురువారం సర్కిల్ పరిధిలోని గ్రామ సచివాలయాలను సందర్శించి తగ్గించిన జి ఎస్ టి పన్నులు గురించి వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు దుకాణాలు, వాణిజ్య సముదాయాల వద్ద విస్తృతంగా వినియోగదారు లకు తగ్గించిన రెట్ల వలన కలిగే ప్రతిఫలాలను వివరించారు. ఇంటింటికి జి ఎస్ టి ఫలాలు అనే అంశం పై నిత్యావసర వస్తువులపై న కలిగే ప్రయోజనాల గురించి వివరించారు . ఈ అవగాహన కార్యక్రమాలు నిర్ఘాతంగా అక్టోబర్ 24 వరకు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అసిస్టెంట్ కమిషన్ ఎల్.రాధిక ,జి ఎస్ టి వో ఏ.గోపాల్ కృష్ణ కిషోర్, జీ ఎస్ టి వో ఎస్.ఎస్.ఎస్.ప్రసాద్, జీ ఎస్ టి వో వై.పద్మజ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవలో భాగంగా మొక్కలు నాటిన డి.డి.ఓ విజయలక్ష్మి, ఎంపీడీవో జి రామకృష్ణ



**బాపట్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పరిధిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. గురువారం వెదుళ్ళపల్లి గ్రామంలో బాపట్ల డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి మొక్కలు నాటి పచ్చదనం పెంపుదలకు పిలుపునిచ్చారు. అనంతరం బేతపూడి గ్రామంలో నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో కలిసి శుభ్రతా కార్యక్రమాలు చేశారు.అలాగే ఈస్ట్ బాపట్ల గ్రామపంచాయతీ పరిధిలోని నందిరాజు తోటలో ఎంపిడిఓ జి.రామకృష్ణ స్వయంగా చీపురు పట్టి ప్రజలతో కలిసి శ్రమదానం చేశారు. గ్రామ సచివాలయం పరిసరాలలో చెత్తను తొలగించి ఆ ప్రదేశంలో మొక్కలు నాటారు. తరువాత గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో స్వచ్ఛ భారత్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, ఎం.ఆర్.సి. శశి కిరణ్, గ్రామ పెద్దలు కందుల బాలకోటేశ్వరరావు, చలమయ్య, కరి మీరయ్య, శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముక్కామలలో నూతన ప్రార్థనా మందిరం ప్రారంభం.




**పెరవలి సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి న్యూస్ :** ముక్కామల గ్రామంలో పాస్టర్ గమానియేలు ఎటర్నల్ లైఫ్ చర్చ్ ప్రారంభోత్సవం గురువారం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టి జనరల్ సెక్రెటరి అరిగెల అరుణ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అరిగెల అరుణకుమారి మాట్లాడుతూ నూతన మందిరం ప్రతిష్ట ప్రారంభోత్సవం సందర్భంగా పాస్టర్ గమనియేలుకి సంఘవిశ్వాసులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగేనేటి రోజుల్లో సర్వజనులకు ఏసుక్రీస్తు సువార్త బోధనలు ప్రతి ఒక్కరికి అందాలని, తద్వారా ప్రజలు ఏసుక్రీస్తు అనుసరించిన మార్గంలో శాంతి సమాధానాలు కలిగి జీవించాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈకార్యక్రమంలో పెద్దఎత్తున సంఘ విశ్వాసులు పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం ప్రేమ విందు ఏర్పాటుచేశారు.

# ఓట్ల చోరీని అరికట్టాలి

## తులసి రెడ్డి ,ధ్రువ కుమార్ రెడ్డి

**వైయస్సార్ కడప జిల్లా సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేసే ఓట్ల చోరీని, ఓటర్ల జాబితాలో అవకతవకలను అరికట్టాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ,పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం సక్రమంగా నడవాలంటే ఏదో ఒక వ్యవస్థ అవసరమని ,అందులో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశానికి అనుకూలంగా ఉంటుందని మన రాజ్యాంగ నిర్మాతలు మనకు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఇచ్చారని అన్నారు .పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణవాయువు అని ,అటువంటి ఎన్నికలకు అవకతవకలు లేని సక్రమమైన ఓటర్ల జాబితా గుండె కాయ లాంటిదని వారన్నారు. దురదృష్టవశాత్తు ఓటరు జాబితా తప్పుల తడకగా తయారు అయిందని ,ఎన్నికల్లో డబ్బు పంపిణీ విచ్చలవిడిగా సాగుతోందని, సైక్లింగ్ ,రిగ్గింగు, దొంగ ఓట్లు వేయడం పరిపాటి అయిందని దీనివలన ప్రజాస్వామ్యం అప హాస్యం పాలవుతుందని వారు ఆవేదన వెలిబుచ్చారు .బిజెపికి అనుకూలంగా లేని చోట్ల వ్యతిరేకంగా పడ తాయని ఓటును ఓటరు జాబితాల నుండి తొలగించడం ,బిజెపికి అనుకూలంగా ఉంటుందని అనుకున్న చోట్ల భారీ స్థాయిలో దొంగ ఓట్లు చేర్పించడం పరిపాటి అయిందని వారు





అన్నారు. బీహార్ లో బిజెపికి ఓట్లు పడవన్న బూతుల నుండి65 లక్షల మంది ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగించారు. ఆన్లైన్ ద్వారా వెరిఫికేషన్ లేకుండా తొలగిస్తున్నారు. బిజెపికి అనుకూలంగా ఉన్నచోట దొంగ ఓట్లను చేర్పించడం సర్వసాధారణం అయిపోయింది .కొన్నిచోట్ల జనాభా కంటే ఓటర్లు ఎక్కువగా ఉంటున్నారు. ఇంటి నెంబర్ లేకుండా అనేక మంది ఓటర్లు ఉన్నారు . ఒకే ఇంటిలో వందల కొద్ది ఓటర్లు ఉన్నారు .పోలింగ్ రోజున సైక్లింగ్ , రిగ్గింగు సర్వసాధారణమైంది. డబ్బు పంపిణీ విపరీతమయింది. ఇటీవల జరిగిన పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలలో అటు టిడిపి, ఇటు వైకాపా ఓటుకు 5000 రూపాయలు పంచడం అందరికీ తెలిసిన విషయమే. దీనివలన ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది. ఎన్నికల కమిషన్ బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారింది .ఎన్నికల కమిషన్ నియామకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం చెప్పుచేతల్లోకి పోయింది.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ,రాజ్యాంగ పరీక్ష కోసం కాంగ్రెస్ పార్టీ ఈ విషయాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుపోవాలనే ఉద్దేశంతో సంతకాల సేకరణ ఉద్యమం దేశవ్యాప్తంగా చేపట్టింది. అందులో భాగంగా ఈనెల 15వ తేదీ నుండి వచ్చేనెల 15వ తేదీ వరకు ఈ ఉద్యమం కొనసాగుతుంది .అందులో భాగంగా గురువారం పులివెందుల నియోజవర్గంలో, వేంపల్లి మండల కేంద్రంలో ఈ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ , నర్రెడ్డి అలివేలమ్మ,చక్రాయపేట మండల అద్యక్షులు రామాంజనేయులు రెడ్డి, పులివెందుల కాంగ్రెస్ నాయకులు భోనాలఖాదర్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న ,వేమయ్య, బండారు వెంకటేశు ,రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ ,బుల్లెట్ రాజా, చిన్నకోట్ల నాగరాజు, మాబు ,రవి, రాఘవయ్య ,షేక్ జిలాని భాష ,సాయి కుమార్ రెడ్డి, అబ్దుల్ ,నరేంద్ర ,ప్రసాద్ రెడ్డి ,వినయ్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ ఆర్థిక వ్యవస్థ మార్పుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి ప్రజా సంకల్ప వేదిక, జెరిపిటి వీరాంజనేయులు, రాష్ట్ర మీడియా జర్నలిజం వైస్ ప్రెసిడెంట్

**కరెన్సీ - భూమి - విలువైన లోహాల పై సమీక్ష జరగాలి**
**కరెన్సీపై వ్యాలీడ్ - ఇన్ వ్యాలీడ్ సంవత్సరాలు వేయాలి,**
**విప్లవాత్మక మార్పులతో బారత దేశం వెలిగిపోతుంది**

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** భారత ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత బ్లాక్ మనీ నిర్మూలనకు ప్రజా సంకల్ప వేదిక, రాష్ట్ర మీడియా అండ్ జెర్నలిజం వైస్ ప్రెసిడెంట్ జరిపిటి వీరాంజనేయులు తన కార్యాలయంలో మీడియా ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు దేశ అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రధాన అడ్డంకి బ్లాక్ మనీ అనేది అందరికి తెలిసిన విషయం అయిన ఎవరికీ పట్టింపులేని పాలన వ్యవస్థ మనది. కొన్ని కఠోర నిర్ణయాలు భారత ప్రభుత్వం తీసుకుంటే కొన్ని సంవత్సరాలలోనే ప్రపంచంలో దేశం వెలిగిపోయే అవకాశాలు ఉంటాయి.

**1 కరెన్సీపై "వాలిడిటీ డేట్" విధానం**

ప్రతి నోటుపై కాలపరిమితి ఉంచడం ద్వారా, నిర్ధిష్ట కాలం తర్వాత ఆ నోటు ఆటోమేటిక్‌గా చెల్లుబాటు కాదని స్పష్టంగా ప్రజల కు అర్థం అవుతుంది. డబ్బు బ్లాక్ చేసే వారికి ఇటువంటి ప్రక్రియ ఒక పిడుగుపాటు లాంటిది అవుతుంది. దీని వల్ల పెద్ద మొత్తంలో నగదును దాచిపెట్టే అవకాశం తగ్గిపోతుంది. వ్యాలీడ్ మని రాకతో కరెన్సీ మార్చే సమయంలో బ్యాంకింగ్ వ్యవస్థలోకి పలు మార్పులు వచ్చి నగదు పెద్ద ఎత్తున జమ అయి డబ్బు లావాదేవీలపై కంట్రోల్ వచ్చి డిజిటల్ మని అవకాశం పెరుగుతుంది. బ్లాక్ మని అనేది ఎక్కడ కనిపించే అవకాశం ఉండదు.

**2 బంగారం మరియు ఇతర లోహ ఆస్తులపై డిక్లరేషన్ తప్పనిసరి**

ప్రజలు లేదా సంస్థలు కలిగిన బంగారం/విలువైన లోహాలును తప్పనిసరిగా ప్రజలు, ఆయా సంస్థలు ప్రభుత్వానికి డిక్లేర్ చేయాలి. డిక్లేర్ చేసిన బంగారం, ఇతర విలువైన లోహ వస్తువులనే నిజమైన ఆస్తిగా ప్రభుత్వం పరిగణించాలిబీ మిగతా ప్రకటించని ఆస్తులను చట్టపరంగా జప్తు చేయాలి...ఇది అక్రమ బంగారం కొనుగోలు విక్రయాలను నియంత్రిస్తుంది.

**3 భూమిపై గరిష్ట సీలింగ్**

ఒక వ్యక్తి లేదా సంస్థకు గరిష్ట భూమి పరిమితి విధించాలి. ఎక్కువ భూమి వ్యక్తులు, సంస్థలు ఒకే దగ్గర కేంద్రీకృతం అవ్వడం వల్ల ఆహార భద్రతకు దారి తీస్తుంది. పేదలకు భూమి దూరం అవుతుంది. ఈ సీలింగ్ వల్ల భూ సమానతకు మేలు చేస్తుంది.

**4 వృథా భూములపై పన్నులు**

వ్యవసాయం చేయని భూములపై అధిక పన్ను విధించడం ద్వారా, భూమిని ఖాళీగా ఉంచకుండా రైతులు, యజమానులు వ్యవసాయం చేసే అవకాశం ఉంటుంది వ్యవసాయ వినియోగం పెరిగి ఆహార ఉత్పత్తి పెరుగుతుంది.


**5 రియల్ ఎస్టేట్ నియంత్రణ**

వ్యవసాయానికి పనికిరాని భూములకే రియల్ ఎస్టేట్ అనుమతులు ఇవ్వాలి. ఈ విధానం వల్ల పచ్చని భూములు రక్షింపబడతాయి, అనవసర రియల్ ఎస్టేట్ విస్తరణ తగ్గుతుంది. ఒకే కుటుంబం ఒక నిర్ధిష్ట స్థలంలో వారికి సరిపడే బహుళ అంతస్థుల భవనాలల్లో వారి ఉమ్మడి కుటుంబాలు వ్యక్తిగా అదే భవనాల్లో ఉంటే భూమి అనవసర వినియోగం తగ్గుతుంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బాగుపడుతుంది. ప్రభుత్వానికి లాభాలు బ్లాక్ మనీ చలామణి తగ్గిపోతుంది. ఆదాయ పన్ను వసూళ్లు పెరుగుతాయి. ప్రజలకు భూమి, బంగారం సమానంగా లభించే అవకాశం ఉంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థ బలపడి ద్రవ్యోల్బణం తగ్గు ముఖం పట్టి బలమైన ఆర్థిక వ్యవస్థలో భారత దేశం ఉంటుంది. ఎలాంటి రాజకీయ సంఘర్షణలు వామపక్ష, విప్లవ, ఉద్యమాలకు చోటు ఉండదు. ప్రజలకు లాభాలు భూమి ప్రజలుకు అందరికి అందుబాటులోకి వస్తుంది. వ్యవసాయం వృద్ధి చెంది ప్రజల ఆర్థిక మూలాలు పెరిగిపోతుంది. మోసపూరిత లావాదేవీలకు అడ్డుకట్ట. ఆర్థిక స్థిరత్వం చక్కబడి సమాన అభివృద్ధి ప్రజలకు ప్రభుత్వం అందించినట్లు అవుతుంది. ఆహార ఉత్పత్తులు అందరికి సమానంగా అందుబాటులోకి వచ్చి సామ్యవాద దేశం అవుతుంది. తుది సారాంశం కరెన్సీపై వాలిడిటీ సంవత్సరం పెట్టి నియంత్రణ చేయడం, ప్రజలు తమ బంగారం డిక్లరేషన్ ఇవ్వడం, ప్రజలు, సంస్థలా భూమికి సీలింగ్ ఇవ్వడం, వ్యవసాయ భూముల వృథా పెట్టకుండా వ్యవసాయ యోగ్యం చేస్తే ఆహార ఉత్పత్తి పెరుగుతుంది. వృథా భూముల్లో రియల్ ఎస్టేట్, పరిశ్రమల స్థాపన జరిగేతే సేద్యం అయ్యే భూమి మిగులుతుంది. సంపన్నులు ఆదాయ పన్నులు అధికంగా చెల్లించగలరు. ఇటువంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకతను పెంచుతాయి. ఈ విధానాలు అమలులోకి వస్తే భారతం బ్లాక్ మనీ రహిత, సమాన వనరుల దేశంగా ప్రపంచంలో అగ్రగామి అవుతుంది.

# ములకలచెరువు టమోటా మార్కెట్ పరిశీలన

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండలం రైతు టమోటా మార్కెట్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఈరోజు పరిశీలన చేయడం జరిగినది ఇక్కడ ఉండబడినటువంటి మండల ఇంచార్జ్ కే అంజన్నప్ప రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మల్లికార్జున ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి పరిశీలన చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి గారు మాట్లాడుతూ రైతులతో ముఖాముఖి సమావేశం జరుగుతూ రైతు ఎకరాకు పెట్టుబడి ఎంత అవుతుంది టమోటాకి అని రైతులని అడగగా అక్కడ ఉన్న బడినటువంటి రైతులు ఒక ఎకరాకు రెండు లక్షలు పై చిలుకతో ఖర్చు వస్తుందని రైతులు తెలియజేయడం జరిగినది దాదాపుగా పంట మొదలు నుంచి కడానుసారం ఒక 25 కిలోల బాక్స్ కి 30 ఎంత రేటు వస్తే గిట్టుబాటు అవుతుందని అడగగా ఆ యొక్క రైతు దాదాపుగా మొదటి నుంచి కడానుసారంగా వస్తే రైతులకు గిట్టుబాటు ధర అవుతుందని రైతులు తెలియజేయడం జరిగినది ఆ యొక్క సమాచారం విన్న తర్వాత జిల్లా కార్యదర్శి వంగిమల రంగారెడ్డి గారు మాట్లాడుతూ ములకలచెరువు టమోటా మార్కెట్ లోని ఒక మండి యజమానులతో కూడా సంబంధించిన అధికారులతో కూడా ఇక్కడ ఉన్నటువంటి ఉన్నబడినటువంటి సమస్యలకు



అడిగి తెలుసుకోవడం జరిగినది కేవలం ఇక్కడ ఉండ బడినటు వంటి స్థలం రెండు ఎకరాలు మాత్రమే ఉన్నది అయితే ఇక్కడికి చిత్తూరు జిల్లా సత్య సాయి జిల్లా అనంతపురం జిల్లా నుండి రైతులు రావడం జరుగుతున్నది మండలం ఉండబడినటువంటి స్థలం రైతులకు ప్రజలకు ఇబ్బందిగా ట్రాఫిక్ అంతరాయం జరుగుతున్నది అని మండి యజమానులు కానీ రైతులు కానీ ఉండబడినటువంటి అధికారులు కానీ తెలియజేయడం జరిగినది అయితే వంగిమల రంగారెడ్డి గారు జిల్లా కార్యదర్శి అయినటువంటి ఈ సమస్య పైన మాట్లాడుతూ ప్రభుత్వం దీనిపైన చర్య తీసుకొని ములకలచెరువు మండలంలో పరిసర ప్రాంతంలో ఎక్కడైనా ప్రభుత్వం 30 ఎకరాలు దాదాపుగా మండీలకు కేటాయించి నూతన మార్కెట్లు ప్రారంభించాలని ఈ యొక్క సమావేశంలో తెలియజేయడం జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న రైతు నాయకులు కౌలు రైతు సంఘం చౌడప్ప యాదవ్ మల్లికార్జున గారు సుబ్బన్న వేణుగోపాల్ రెడ్డి సలీం భాష నిజాముద్దీన్ వెంకటస్వామి తదితరులు పాల్గొనడం జరిగినది.

## బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో బాణాల పండుగ



**జి సిగడాం , ప్రజాజ్యోతి న్యూస్:** జి సిగడం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల్లోని బెజ్జిపురం యూత్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి సహకారంతో ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ స్కూల్ రెడీనెస్ ,బాలావికాస్ ప్రోగ్రాంలో భాగంగా దసరా ఉత్సవాలలో భాగంగా 1,2,3 అంగన్వాడి కేంద్రాలలో బాణాల పండుగను కడు రమ్యంగా నిర్వహించారు. ప్రాచీన సాంస్కృతిక స్మృతులను గుర్తు చేసుకుంటూ ఏథయ మీ దయ మా మీద లేదా అనే దసరపాటలు ఆలపిస్తూ విధులలో సందడి చేశారు.కమ్యూనిటీ ఆర్గనైజర్ కాల శ్రావణి ఏ. అప్పలనాయుడు పి అప్పలనాయుడు ఐ.రాధ దసరా యొక్క విష్టతను బాణాల పండుగ గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎస్ రమాదేవి,ఎం.రాధిక , సి.హెచ్ భారతి , అంగన్వాడి ఆయాలు క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్స్ చిన్నారులు,పేరెంట్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వేగేశ్వరపురం లో స్వస్థనారి స్వశక్త్ పరివార్ అభియాన్



**తాళ్లపూడి ,సెప్టెంబర్25, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వేగేశ్వర పురంగ్రా మం లో "స్వస్థనారీ స్వశక్త్ పరి వార్" కార్యక్రమాన్ని డాక్టర్.హారికగుప్తాపర్యవేక్షణలోనిర్వహించారు.ఈ సంద ర్భంగా గర్భిణీ స్త్రీలకు , వృద్ధులకు మొత్తంగా కలిపి 120 మం దికి వైద్య సేవలు అందించి టీబీ పే షెంట్లకు ఫుడ్ బాస్కెట్లు అందించి నట్లు డాక్టర్ హారిక గుప్తా తెలిపా రు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొ మ్మిరెడ్డి.పరశరామారావు,కూటమినాయకులుకైగాల.శ్రీనివాస్,తాళ్లపూడి మండల ఇంచార్జ్ బూసి.సురేం ద్రనాథ్ బెనర్జీ, బిజెపి మండల అ ధ్యక్షు డు ఇందుగుల. రామ కృష్ణ, గో కవరపు జితేందర్ రవి, ఎలు గుబంటి బాలక్రిష్ణ,రావిపాటి.ల క్ష్మణరావు, నక్కా.వెంకటేశ్వర రావు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరు లు పాల్గొన్నారు

## శుభంకరి రూపంలో గాయత్రీ మాత



**తాళ్లపూడి ,సెప్టెంబర్25,ప్రజాజ్యోతి న్యూస్** దేవీ నవరాత్రి పూజల్లో భాగంగా గురువారం తాళ్లపూడి గాయత్రీ మా త శుభాంకరి రూపం లో దర్శన మి చ్చారు.రెండు వేల కి పైగా పసుపు కొ మ్ములతో చేసిన గజమాలను ధ రించి గురుగ్రహ అనుగ్రహం పొందే విధంగా భక్తులకు దర్శనమిచ్చి పరవశింపజేశారు. మహిళా భక్త బృందం విన్నూత్న రీతిలో నిరా డంబరంగా భక్తి శ్రద్ధలతో చేస్తున్న ప్రత్యేక అల కరణలు భక్తులకు ఆనందపరవ శ్యాన్నిపెంచుతున్నా యి.మహిళలు మణిద్వీప వర్ణన పారాయణ చేసి వివిధ పదార్థాలను నివేదించారు.పరస.రాధాకృష్ణ సుందరకాండ పారా యణ చేస్తున్నా రు

## వ్యక్తి అనుమానాస్పద మృతి..





**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..**పామిడి మండల పరిధిలోని జి. కొట్టాలకు చెందిన సతీష్ కుమార్ రెడ్డి (34) అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన కాళాపురం సమీపంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సంఘటనా స్థలంలో రక్తపు మడుగులో ఉన్నటువంటి సతీష్ కుమార్ రెడ్డి గొంతుపై రక్తపు గాయాలుండటం పక్కనే ద్విచక్రవాహణం పడివున్న తీరును పరిశీలించిన పలువురు ఎవరో హత్య చేసుంటారని వాఖ్యానిస్తుండటం గమనార్హం. జి. కొట్టాల కాశీవిశ్వనాథరెడ్డి కుమారుడు సతీష్ కుమార్ రెడ్డి వైసీపీలో కీలకంగా వ్యవహరించగా ఆయన మృతికి గల కారణాలు తెలియరాలేదు. సతీష్ కుమార్ రెడ్డి మృతి ప్రమాదమా.. రాజకీయ వ్యవహారమా.. లేక వ్యక్తిగత కారణాలా అన్నది తేలాల్సివుంది. అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సతీష్ కుమార్ రెడ్డి

## సాహితీ కిరీటి పురస్కారానికి ఎంపికైన డా .జొన్నకూటి



**తాళ్లపూడి,సెప్టెంబర్ 25, ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని పైడిమెట్ట గ్రా మానికి చెందిన కవి, రచయి త,ప్రచురణ కర్త , జర్నలిస్ట్, ఉ పాధ్యాయులు, సామాజిక సే వా కార్యకర్త డా .జొన్నకూటి ప్ర మోద్ కుమార్ అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక అందజేయు సాహితీ కిరిటి పు రస్కారానికి ఎంపికైనారు. తె లుగుభాష సంస్కృతి, తెలుగు వైభవం తెలుగు సాహిత్యం, తెలుగు కళలు పరిరక్షణ కోసం నిరంతరాయంగా పనిచేస్తున్న అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక సెప్టెంబర్ 28 ఆదివారం నాడు హైదరాబాద్ లోని బిర్లాఆడిటోరియంలో జరిగే అవార్డులు ప్రధానోత్సవం లో ప్రమోద్ ఈ పురస్కారం అందుకోనున్నారు. డా .జొన్న కూటి ఇప్పటికే పలు సాహిత్య, కళా, సేవా సంస్థల నుండి అనే క అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సాహితీ కిరీటి పురస్కారం అందుకోనున్న ప్ర మోద్ ను మిత్రులుఆనంద్, ఫ ణి, శ్రీను, సురేష్, శివ, నాగ రాజు, మల్లి బాబు, రమే ష్, కిరణ్, సత్యానందం, లీలా వ తి, మీడియా మిత్రులు అభి నందించారు

# పి ఎం స్వనిధి 2. లోక కళ్యాణ్ మేళా పథకము ను సద్వినియోగం చేసుకోండి




**రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**

**రాయచోటి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పి ఎం స్వనిధి 2. లోక కళ్యాణ్ మేళా పథకము ను సద్వినియోగం చేసుకోవాలని రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం రాయచోటి మెప్మా కార్యాలయం నందు వీధి విక్రయదారులకు శ్రీయుత జిల్లా పథక సంచాలకులు మెప్మా అన్నమయ్య అధ్యక్షతన అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన పి ఎం స్వనిధి 2. లోక కళ్యాణ్ పథకము ద్వారా వీధి విక్రయదారులు, చిన్న వ్యాపారాలు చేసుకొను ఈ పథకం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.. లబ్ది దారులు మరియు కుటుంబ సభ్యులు ఈ పథకము ద్వారా రూ.15 ల నుండి రూ.50 వేల వరకు ఋణాలు ఇవ్వడము జరుగుతుందని, మొదటి విడత మునుపు ఉన్న రూ.10 వేల నుండి రూ.15 వేలు, రెండవ విడత రూ.20 వేల నుండి రూ.25 వేల వరకు మరియు మూడవ విడత రూ.50 వేల వరకు పెంచినట్లు తెలిపినారు.ప్రధానమంత్రి జన శ్రీబీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ,ఒక దేశం ఒక రేషన్ కార్డు , జనని సురక్ష యోజన, పీఎం మాతృ వందన యోజన, పథకంలో పొందవచ్చును అని తెలిపారు అర్హులైన వీధి విక్రయదారులు వీటిని సద్వినియోగం చేసుకోనవలెనని సూచించినారు. అర్హత మేరకు వెంటనే ఋణాలు మంజూరు చేయాలని బ్యాంకులను కోరినారు.ప్రతి చిరు వ్యాపారి ఈ పథకం క్రింద నమోదు అయ్యేలా మెప్మా అధికారులు సిబ్బంది పని చేయాలన్నారు. అతి తక్కువ ప్రీమియం తో కేంద్ర ప్రభుత్వము అందిస్తున్న జె బి వై మరియు సురక్ష భీమా యోజన పథకాలలో నమోదు చేసుకొనవలెనని సూచించినారు. వడ్డీ వ్యాపారస్తుల నుండి విముక్తి పొంది బ్యాంకుల ద్వారా మాత్రమే 2. ద్వారా ఋణం పొంది సక్రమ వాయిదా పద్ధతి లో చెల్లించి ప్రభుత్వము అందించే అన్ని రాయితీలను పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి శ్రీమతి లక్ష్మీ,ఎల్ డి ఎం ఆంజనేయులు,మెప్మా అధికారులు,సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పవిత్ర సంగమం వద్ద దసరా మహోత్సవాలు





**పలు అలంకారాల్లో దర్శనమిస్తున్న అమ్మవారు!**
**చూపరులను ఆకట్టుకున్న నృత్యప్రదర్శన!**

**జి.కొండూరు:(సెప్టెంబర్ 25,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**కృష్ణ...గోదావరి నదుల అనుసంధానం ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద 'విజయనర్తనం' ఉత్సవాల్లో భాగంగా నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నే ఎమ్మెల్యే వసంత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక హెూదా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...చారిత్రక ప్రాధాన్యత కలిగిన కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 'విజయనర్తనం' పేరుతో ఎంతో ప్రతిష్టాత్మకంగా పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణంలో విజయదశమి ఉత్సవాలు శోభాయమానంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.అలాగే మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను ఇక్కడ నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.పవిత్ర సంగమంకు పూర్వ వైభవం తెచ్చేదిశగా కృషి చేసినట్లు ఎమ్మెల్యే వసంత వెల్లడించారు.అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.విజయనర్తనం' ఉత్సవాల్లో భాగంగా 300 మంది కళాకారులతో ప్రత్యేక నృత్యప్రదర్శనను చూపురులను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. అనంతరం భక్తి గీతాలకు నృత్యం చేసి అలంరించిన మహా బృందం కళాకారులను, కొండపల్లి మున్సిపాలిటీ పాలకవర్గాన్ని అభినందించారు.ఈఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే జి.కొండూరు స్వయంభూ పుట్ట నాగేంద్ర స్వామి

**జి.కొండూరు:(సెప్టెంబర్ 25,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం జి.కొండూరు గ్రామంలో.... సొసైటీ బ్యాంకు పక్క బజారు నందు స్వయంభు వెలిచేసి ఉన్న జి.కొండూరు పుట్ట నాగేంద్ర స్వామి కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా రోజు....రోజుకు పేరు గడిస్తున్నారు.రోజు భక్తులతో కలకలలాడుతూ నిత్యం పూజలు అందుకుంటున్న స్వామి పుట్ట నాగేంద్ర స్వామి.రోజు...రోజుకు భక్తుల్లో నమ్మకాన్ని పెంచుకున్న దేవుడిగా నాగేంద్రుడు పేరు గడించాడు. ఈ పుట్ట నాగేంద్ర స్వామి దేవాలయంకు అనేక మంది వివాహం కానీ యువకులు,యువతులు,అలాగే సంతానం లేని భార్యా..భర్తలు ఈ దేవుడి సందర్శించి మొక్కులతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ..ఉపవాసాలు ఉంటూ... భక్తి-శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ ఉంటారు.అనేక మందికి భార్యాభర్తలకు సంతానం కలిగి,యువతి,యువకులకు వివాహలు జరిగిన సంఘటనలు ఉండటం తో భక్తులు ఈ పుట్ట నాగేంద్ర స్వామి పై మరింత నమ్మకం పెరిగిందని చెప్పవచ్చు.అలాగే ప్రతి శుక్రవారం ఈ దేవాలయానికి మారుమూల గ్రామాల నుంచి అనేకమంది భక్తులు సందర్శిస్తూ ఉంటారు.చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు,పుట్టి వెంట్రుకలు అలాగే ఉయ్యాలలో వేయడం ఇలాంటి కార్యక్రమాలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ ఉంటున్నారు.ప్రతి ఏటా నాగుల చవితి పండుగ సందర్భంగా అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ బృందం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉంటారు.స్వామివారు స్వయంభూ రూపంలో దర్శనమిస్తూ,శాశ్వతంగా ఆ స్థలంలోనే వెలిశారని భక్తుల నమ్మకం!భక్తితో కోరిన దోషాలను స్వామి తొలగిస్తారని నమ్మకం ఉన్నట్లు,ఈ అనుభవాన్ని పొందిన భక్తులు, స్వామివారిని కలగనిపించుకున్నట్లు చెబుతారు.అలాగే ఒక్కసారి స్వామివారి దర్శనం పొందిన భక్తులకు,ఆయన స్వయంబుగా పుట్ట రూపంలో దర్శనమిస్తారని, ఆ దివ్య దర్శనమే జీవితాన్ని మారుస్తుందనే విశ్వాసం భక్తుల హృదయాల్లో ఉంది. జి.కొండూరు పుట్ట నాగేంద్ర స్వామి మహిమను తెలుసుకునేందుకు ఒకసారి అయినా దర్శనం చేయాలన్నది భక్తుల ఆకాంక్ష!



## వెదుళ్లపల్లి, సిసిఎస్ స్టేషన్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ

**బాపట్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ గురువారం పలు విభాగాలను తనిఖీ చేశారు. వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్, సిసిఎస్ స్టేషన్, డాగ్ స్క్వాడ్, పెట్రోల్ బంకలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంజాయి, మత్తుపదార్ధాల విక్రయం చేస్తే ఎవ్వరినీ వదలబోమని హెచ్చరించారు. యువతను మత్తు పదార్థాల బానిసలుగా మారకుండా కాపాడేందుకు పోలీసులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సహాయ డెస్క్ పనితీరును ప్రత్యేకంగా సమీక్షించిన ఎస్పీ, మహిళా ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కారమవ్వాలని ఆదేశించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి, సిబ్బందితో సమస్యలు తెలుసుకున్నారు.డాగ్ స్క్వాడ్ జాగిలాలపై శిక్షణ, పర్యవేక్షణ అంశాలు తెలుసుకున్న ఎస్పీ, పెట్రోల్ బంక్‌లో అగ్ని నిరోధక పరికరాల పనితీరును పరిశీలించి, సిబ్బందికి ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు.



## చనిపోయాక కూడా ప్రాణదాతగా నిలిచిన గొట్లమిట్ల వంశీధర్ రెడ్డి

వంశీధర్ మృతికి నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



**గాలివీడు సెప్టెంబర్ 25 ( ప్రజా జ్యోతి )** గాలివీడు మండలానికి చెందిన అరవీటివాండ్లపల్లె గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గొట్లమిట్ల వంశీధర్ రెడ్డి బుధవారం బెంగుళూరులో మృతి చెందారు. భౌతికకాయాన్ని గురువారం స్వగ్రామానికి తీసుకురాగా, వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి స్వయంగా వెళ్లి నివాళులు అర్పించారు.వంశీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఓదార్పు పలికారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, వంశీధర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ, స్దానికంగా మంచి సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. పార్టీకి అతని మృతి తీరనిలోటని తెలిపారు.అలాగే, తన మరణానంతరం వంశీధర్ రెడ్డి అవయవదానం చేయడం సేవాతత్పరతకు నిదర్శనమని కొనియాడారు. ఇతని నిర్ణయం ద్వారా ఇతరులకు ప్రాణదానం కలగడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషణ్ రెడ్డి,మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి,జిల్లా వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్,వైఎస్ఆర్ సీపీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష, స్థానిక నాయకులు విశ్వనాథ్ రెడ్డి, చిన్నరెడ్డి, నిజాముద్దీన్, సుధాకర్ రెడ్డి, అమీన్, గంగాధర్ నాయుడు, పెద్దప్ప, బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ స్పీకర్ తమ్మినేని

- కుటుంబ సమేతంగా దర్శించుకున్న తమ్మినేనికి ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ
- పురోహితుల వేదమంత్రోర్చనల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన సీతారాం



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి ఇంద్రకీలాద్రిపై వెలసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దుర్గా దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు శ్రీ కాత్యాయనీ దేవి గా అవతరించిన అమ్మవారిని తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.అనంతరం సీతారాం కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం చేసుకున్న అనంతరం తమ్మినేని దంపతులకు వేద ఆశీర్వచనం అందజేసి ,ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు, అమ్మ వారి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మేయర్ రాయని భాగ్య లక్ష్మీ రాష్ట్ర పంచాయతీరాజ్ జాయింట్ సెక్రటరీ వావిలిపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శి గోపాల్ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాదళిత సర్పంచ్ అనే ప్రభుత్వ సమావేశాలకు ఆహ్వానించరు

**అవమానాలకు గురి చేస్తున్నారు అటువంటి పి ఎస్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**దళిత సర్పంచ్ లీలావతి**



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండలం పరిధిలోని పెండేకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి గోపాల్ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని పెండేకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ లీలావతి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పెండేకల్ గ్రామంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు తనను ఆహ్వానించడం లేదని ఆవేదన ఆమె తమ ఆవేదన చెందారు. తాను ఒక దళిత మహిళా సర్పంచ్ కావడం వల్లే పంచాయతీ కార్యదర్శి గోపాల్ తనను ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా అవమానానికి గురి చేస్తున్నారని ఆమె ఆవేదన చెందారు. గురువారం తమ గ్రామంలోని పాఠశాల వద్ద చెట్లు నాటే కార్యక్రమానికి తనను ఆహ్వానిస్తారని ఇంటి వద్ద ఉన్నానని, అయితే పంచాయతీ కార్యదర్శి గోపాలు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎంపీడీవో, యు ఓ ఆర్ డి, ప్రజా ప్రతినిధులు కాని వారి చేత చెట్లు నాటించే కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆమె ఆవేదన చెందారు. తన సొంత గ్రామంలో జరిగే కార్యక్రమానికి తననే పిలవకపోవడం ఏమిటని ఆమె ఆవేదన చెందారు. ఈ విషయంపై స్థానిక అధికారులకు తెలియజేసిన వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందువల్ల జిల్లా కలెక్టర్ కు స్వయంగా వెళ్లి ఫిర్యాదు చేస్తానని ఆమె తెలిపారు. అవసరమైతే ఎస్సీ, కమిషనర్ కు, మహిళా కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేస్తానని ఆమె తెలిపారు. పంచాయతీ కార్యదర్శి గోపాల్ పై చర్య తీసుకునే వరకు పోరాడతానని ఆమె తెలిపారు..

## శ్రీ కాత్యాయని దేవి అవతారం లో దర్శనమిచ్చిన రాజ రాజేశ్వరి అమ్మవారు



**బద్వేల్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** గోపవరం మండలం మడకలవారిపల్లి సుదర్శన ఆశ్రమంలో శ్రీ శ్రీ శ్రీరామానుజాఆచార్యుల వారి దివ్య ఆశీసులతో దసరా శరన్నవరాత్రి మహోత్సవం సందర్బంగా ఈరోజు 4 వరోజు శ్రీ రాజ రాజేశ్వరి దేవి శ్రీ కాత్యాయని దేవి అవతారం లో శిశ్య కోటి భక్తులఅందరికి అంగరంగ వైభవంగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, శ్రీమాన్ వెంకట ప్రసాదాచార్యులు వెంకటేశ్వరా చార్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మాయమౌతున్న నైతిక విలువలు..

**ప్రపంచీకరణమాయలో ధనమే ప్రధానంగా మారిన తీరు!**
**విచక్షణ గల మనుషిలో స్వార్థం, రాక్షసత్వం పెరిగిపోతుంది!**

**జి.కొండూరు:(సెప్టెంబర్ 25,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు,స్పెషల్ స్టోరీ):** మనిషి కడలి లోతుల్ని, అంతరిక్షపు అంచుల్ని చేదిస్తూ విజ్ఞాన ప్రపంచంలో అభివృద్ధి పేరిట విహరిస్తున్నాడు. కానీ పాత రాతి యుగపు మనిషిలా ప్రవర్తించడం అత్యంత విచారకరం. నేడు మనిషి వెనక్కి నడుస్తున్నాడా!..పతనం అంచున ఊగిసలాడుతున్న మానవత్వపు విలువలు, సామాజిక స్పృహ, మానవ సంబంధాలు చూస్తుంటే?బాధ్యత, భద్రత లేని ఈ ఆధునిక కాలంలో మనిషి ప్రవర్తన గమనిస్తే!. జ్ఞానం వెనువెంటే అజ్ఞానం, తెలివి వెన్నంటే అమాయకత్వం, ధైర్యం వెనకే భయం మనిషిని పట్టి పీడిస్తున్నాయి. విచక్షణ గల మనుషుల్లో అమూల్యమైన మానవత్వపు విలువల జాడలు ఎంత వెతికినా కానరావడం లేదు. ఒకవైపు మనిషి గ్రహాల స్థితిగతులు లెక్కిస్తూ, కృత్రిమ గ్రహాలను సృష్టిస్తున్నాడు. కానీ భవిష్యత్తు ఫలితాల కోసం అదృష్టం, అంధ విశ్వాసాలు, ఛాందస ఆలోచనలు, అర్ధ సత్యాలు, అసత్యాల భ్రమలో పడకుండా సత్యాన్ని నమ్మాలి. సమాజ హితం కోరి మార్పు కోసం అభ్యుదయ, హేతువాద, వైజ్ఞానిక దృష్టితో ప్రవర్తించాలి. మృగ్యమవుతున్న మానవత్వ విలువలను నెలకొల్పుతూ, సంస్కారవంతమైన సమాజ నిర్మాణం కోసం రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండాలనేది విస్మరించరాదు. కార్పొరేట్, వ్యాపార ప్రపంచంలో పడిన మనిషికి ధన(ఆర్థిక)మే ప్రధానంగా మారిపోయింది. కుటుంబ బంధాలను, ప్రాణాలను లెక్కచేయకుండా, విచక్షణను, చదివిన చదువులను, విజ్ఞానాన్ని మరిచి అమానవీయంగా, విలువలు మరిచి ప్రవర్తిస్తున్నాడు. మనిషిలో స్వార్థం, ఆర్థిక, అధికార ఆధిపత్య భావజాలం పెరిగిపోతున్నాయి. ఆస్తి కోసమో, ప్రేమ కోసమో, ధనం కోసమో బంధాల మధ్య అనుమానాలు, అపోహల పొరలు కమ్ముకుంటున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట, ఏదో ఒక సందర్భంగా జరుగుచున్న సంఘటనలు చూస్తుంటే?ఆస్తులు, ప్రేమ, అవసరాల కోసం అయిన వారినే విచక్షణ కోల్పోయి చంపుకుంటున్నారు. ఇలా మానసిక భావోద్వేగాలను అదుపులో పెట్టుకోలేక క్షణికావేశంలో హత్యలకు పాల్పడుతున్నారు. ఈ సంఘటనలు కన్న, విన్న మనసున్న మనుషుల హృదయాన్ని కలచి వేస్తున్నాయి. ఈ ఘటనలు నానాటికి పెరిగిపోతున్నాయి. వీటిని ఈ సమాజం నుంచి, మానవుల మనసుల్లోంచి శాశ్వతంగా నిర్మూలించలేమా!. అభివృద్ధి, విజ్ఞానం వీటికి పరిష్కారం చూపలేదా? మనమందరం నేడు తీవ్రంగా ఆలోచించాల్సిన సమయం తీవ్రమైన విషయం ఇదే. ఇలా నేరాలకు పాల్పడే ముందు, దాని తర్వాత జరగబోవు పరిణామాలను ఆలోచన చేసుకోలేక పోవడమే జరుగుతున్న ఘోరాలకు కారణం. ఒక మనిషి ఇంకో మనిషిపై, ఒక మానవ సమూహం ఇంకో సమూహం పై హింసకు పూనుకోవడం ముమ్మాటికి రాక్షసత్వ, అనైతిక చర్యగా భావించాల్సిందే. ఈ విపరీత ధోరణులకు స్వస్తి చెప్పకపోతే భవిష్యత్తు అంధకారమే. విజ్ఞాన దివిటీని చేబూని తప్పుడు ప్రవర్తనను సరి చేసుకోవాలి. శాస్త్రీయ స్ఫూర్తిని నింపుకొని, మానవతా వాదాన్ని జత చేసుకుని తమను తాము సంసిద్ధులు కావాల్సి ఉంది. మనిషి రుజువర్తనతో నడు(నడిపి)స్తూ విలువలు నెలకొల్పాలి. రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలి. తదేకమైన దృష్టితో ముందుకు నడిస్తే వేగం పెరిగి ఎంచుకున్న గమ్యం చేరుకోగలం. అలా కాదని కావాలని వెనక్కి నడిస్తే గతి తప్పి చతికిల పడతం. ప్రపంచీకరణ వలలో పడిన మనిషి మానవత్వం మరిచిపోతున్నాడు. ధనమే ప్రధానంగా భావిస్తూ విలువలకు, ప్రేమానురాగాలకు బంధాలకు తిలోదకాలిస్తున్నారు. ఈ విధానంలో మార్పుతేవడంలో ప్రధాన పాత్ర పోషించాల్సింది ప్రభుత్వాలు, సమాజం. ఈ సంక్షేమ, శ్రేయో సమాజంలో ప్రజలపై మోయలేని భారాలను తగ్గించాలి. మానసిక ఒత్తిడి కొంత మేరకు ఈ ఘటనలకు కారణమౌతాయని మానసిక నిపుణుల అభిప్రాయం. ఒకవైపు ప్రభుత్వాలు పాలనలో మానవీయత చాటాల్సిన చోట ఒత్తిడిని పెంచుతూ మరో వైపు కార్పొరేట్ల, ధనవంతుల సేవలో మునిగి తేలుతున్నారు. లాభాలే ధ్యేయంగా మార్కెట్ కోసమే మనుషులన్నట్లుగా మార్చేస్తున్నారు. మానవ విలువలు మృగ్యమైపోతున్నాయి. ఇలాంటి తరుణంలో చీడపీడల్లా సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతలను నివారించేందుకు అందరం నడుం బిగించాలి. విలువలు, మానవత్వం, సామాజిక స్పృహ సమాజంలో నెలకొల్పేలా విస్తృత అవగాహన కల్పించాలి. జన జీవన ప్రమాణాలు మెరుగు పరచాలి. అసమానతలు లేని శాంతి సామరస్య సమాజం ఏర్పాటుకు ప్రభుత్వాలు, పౌర సమాజం చిత్తశుద్ధితో పూనుకోవాలి.



సీనియర్ జర్నలిస్ట్ బి.నాగేశ్వరరావు

## బాపట్లలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్




**బాపట్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం లో భాగంగా గురువారం బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఇస్లాంపేట, నరాలశెట్టివారి పాలెంలో శ్రమదానం నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి నేతృత్వంలో డ్రైనేజీ పూడికతీత, రోడ్ల వెంబడి పిచ్చిమొక్కల తొలగింపు, పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలులో భాగంగా కమిషనర్ స్వయంగా దుకాణాలను తనిఖీ చేసి వ్యాపారులకూ ప్రజలకూ అవగాహన కల్పించారు. 100 పర్సెంట్ ప్లాస్టిక్ రహిత బాపట్ల సాధనలో ప్రజల సహకారం అవసరమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాపట్ల టిడిపి పట్టణ అధ్యక్షుడు గులపల శ్రీనివాస్ మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, రెడ్‌క్రాస్ అధ్యక్షుడు నారాయణ బట్టు, శానిటరీ ఇన్స్పెక్టర్స్ కరుణ, సయ్యద్ నజీర్, మెప్మా సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పనులను పూర్తి చేయండి

**రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**



**రాయచోటి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి టౌన్ టానా నుండి మాసా పేట వరకు ఎన్నో సం.రాలు గా అసంపూర్తి గా ఉన్న రోడ్డు మరియు డ్రైనేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు గురువారం రాయచోటి లో రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం లో రాయచోటి నియోజకవర్గ పరిధి లో జరుగుతున్న పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సమీక్షించారు.ఈ సందర్భంగా డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి టౌన్ లో టానా నుండి మాసా పేట వరకు ఎన్నో సం.రాలు గా అసంపూర్తి గా ఉన్న రోడ్డు మరియు డ్రైనేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు..రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకొని రావాలన్నారు.రాయచోటి ఆర్ డి ఓ శ్రీనివాసులు,ఎన్ హెచ్ ఈఈ శ్రీనివాస రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**రాయచోటి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పట్టణంలో ఉన్న అర్బన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ స్టేషన్‌లోని అన్ని విభాగాలను స్వయంగా పరిశీలించారు. రికార్డులు, కేసు డైరీలు, లాకప్ గది, ఫిర్యాదుల రిజిస్టర్, సిబ్బంది విధి నిర్వహణ అన్నింటినీ శ్రద్ధగా పరిశీలించి పోలీసు సిబ్బందికి తను సూచనలు సలహాలు ఇచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, పోలీసు అధికారుల తీరు మర్యాదపూర్వకంగా ఉండాలని ఎస్పీ గారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. "ప్రజల విశ్వాసమే పోలీసులకు అత్యంత పెద్ద బలం" అని ఆయన అన్నారు. అనంతరం ఎస్పీ గారు పాత పోలీసు క్వార్టర్స్ లోని పోలీసు జాగిలాల కెనల్స్ ను కూడా సందర్శించారు. అక్కడ డాగ్స్ సంరక్షణ, శిక్షణ, ఆహార సదుపాయాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. "నేరాల నియంత్రణలో పోలీసు జాగిలాల పాత్ర కీలకం. వీటికి తగిన శ్రద్ధ చూపాలి" అని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే పోలీసుల అసలైన విజయమని ఎస్పీ గారు పేర్కొన్నారు.ప్రతి పోలీసు క్రమశిక్షణతో, అంకితభావంతో సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.సమాజంలో శాంతి, భద్రతలు కాపాడటం పోలీసుల ప్రథమ కర్తవ్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, రాయచోటి అర్బన్ సీఐ బీవీ చలపతి, యస్ఐ బాలకృష్ణ, పోలీస్ డాగ్స్ ఇంచార్జి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మణిగండన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ సమావేశంలో అంకెం ఇందిరా ప్రియదర్శిని



**జి.కొండూరు:(సెప్టెంబర్ 25,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు:**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,మైలవరం నియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ సతీమణి ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు పొందిన అంకెం ఇందిరా ప్రియదర్శిని గురువారం విజయవాడ లోని ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్ ఆధ్యక్షతన జరిగిన తొలి సమావేశంలో సహచర డైరెక్టర్ల తో కలిసి పాల్గొన్నారు.

# కొత్త జీఎస్టీ రేట్లతో ప్రజలకు మరింత డబ్బు ఆదా

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**రాయచోటి, సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త జీఎస్టీ రేట్లతో ప్రజలకు మరింత డబ్బు ఆదా అవుతున్నట్లుగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కింద పేర్కొన్న విధంగా పలు వస్తువులపై ధరలు తగ్గాయని ప్రజలు తగ్గిన జీఎస్టీ లను దృష్టిలో పెట్టుకొని వస్తువుల వినియోగాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారు. వ్యక్తిగత సంరక్షణ పేస్ట్ (100 గ్రా): పాత పన్ను 18% ఉనప్పుడు 100. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 89. ఆదా: ?11 షాంపు (180 మి.లీ): పాత పన్ను 18% ఉన్నప్పుడు ?180-490. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 160-436. ఆదా: ?20-?54హెయిర్ ఆయిల్ (100 గ్రా): పాత పన్ను 18% ఉన్నప్పుడు100. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు %వీ౯ా 89. ఆదా: ?11 ప్యాకేజ్డ్ ఫుడ్స్ డెయిరీ ప్యాక్డ్ పరోటా: పాత పన్ను 18% ఉన్నప్పుడు 80. కొత్త పన్ను ఉన్నప్పుడు68. ఆదా: ?12 చీజ్ (500 గ్రా): పాత పన్ను 12% ఉన్నప్పుడు 305. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 285. ఆదా: ?20 ప్యాక్డ్ పనీర్/చెన్నా: పాత పన్ను 5% ఉన్నప్పుడు 210. కొత్త పన్ను 0% ఉన్నప్పుడు 200. ఆదా: ?10 పానీయాలు ఇన్స్టెంట్ కాఫీ (50 గ్రా): పాత పన్ను 18% ఉన్నప్పుడు 180. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 160. ఆదా: ?20 ప్యాకేజ్డ్ వాటర్ (20 లీ): పాత పన్ను 12% ఉన్నప్పుడు 400. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 375. ఆదా: ?25 స్నాక్స్, కన్ఫెక్షనరీ ప్రాసెస్డ్ ఫుడ్స్ నమ్కీన్స్ (500 గ్రా): పాత పన్ను 12% ఉన్నప్పుడు 120. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 112. ఆదా: ?8 చాక్లెట్లు (100 గ్రా): పాత పన్ను 18% ఉన్నప్పుడు 100. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 89. ఆదా: ?11 పాస్తా (300 గ్రా): పాత పన్ను 18% ఉన్నప్పుడు 150. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 133. ఆదా: ?17 ఫ్రోజెన్ న్యూట్రిషన్ ఉత్పత్తులు ఐస్ క్రీమ్ కోన్: పాత పన్ను 18% ఉన్నప్పుడు ?%35. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 31. ఆదా: ?4 న్యూట్రిషన్ డ్రింక్ (1 కిలో): పాత పన్ను 18% ఉన్నప్పుడు 390. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 347. ఆదా: ?43 వైద్య/మెడికల్ కిట్స్ క్యాన్సర్ మెడిసిన్: పాత పన్ను 12% ఉన్నప్పుడు 1000. కొత్త పన్ను 0% ఉన్నప్పుడు %892. ఆదా: ?108 డయాగ్నస్టిక్ కిట్: పాత పన్ను 12% ఉన్నప్పుడు 15000. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 14063. ఆదా: ?937 సర్జికల్ పరికరాలు: పాత పన్ను 18% ఉన్నప్పుడు 1000. కొత్త పన్ను 12% ఉన్నప్పుడు 889. ఆదా: ?111 స్టేషనరీజి పెన్సిల్స్: పాత పన్ను 12% ఉన్నప్పుడు 10. కొత్త పన్ను మినహాయింపు ఉన్నప్పుడు8.93. ఆదా: ?1.07 గ్లోబ్: పాత పన్ను 12% ఉన్నప్పుడు 250-500. కొత్త పన్ను మినహాయింపు ఉన్నప్పుడు 223-447. ఆదా: ?27-53 నోట్ బుక్స్: పాత పన్ను 12% ఉన్నప్పుడు 50-150. కొత్త పన్ను మినహాయింపు ఉన్నప్పుడు 44.65-134. ఆదా: ?5.35-16 ఆటోమోటివ్స్ మారుతి సెలెరియో కార్: పాత పన్ను 28% ఉన్నప్పుడు 5,64,000. కొత్త పన్ను 18% ఉన్నప్పుడు 5,19,937. ఆదా: ?44,063 హెూండా యాక్టివా (110 టూ వీలర్: పాత పన్ను 28% ఉన్నప్పుడు %వీ౯ా ?%83,357. కొత్త పన్ను 18% ఉన్నప్పుడు ?%76,844. ఆదా: ?6,513 క్రీడా పరికరాలు సైకిల్ (?2500 కంటే తక్కువ): పాత పన్ను 12% ఉన్నప్పుడు ?%2500. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 2343. ఆదా: ?157 స్పోర్ట్స్ కిట్: పాత పన్ను 12% ఉన్నప్పుడు 7600. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు %వీ౯ా ?%7125. ఆదా: ?475 బొమ్మలు ఇండోర్ గేమ్స్: పాత పన్ను 12% ఉన్నప్పుడు 500. కొత్త పన్ను 5% ఉన్నప్పుడు 469. ఆదా: ?31




## హెూంగార్డు కుటుంబానికి సహచరుల ఆర్థిక సహాయం

**జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ చేతులు మీదుగా**



**రాయచోటి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు బి. ఈశ్వర్ నాయక్ 323) విధులకు వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటనతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. కుటుంబానికి అండగా నిలిచేందుకు జిల్లా హెూంగార్డులు తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా ఇచ్చి, మొత్తం ?2,32,172/- సమకూర్చారు. ఆ మొత్తాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ చేతుల మీదుగా మరణించిన హెూంగార్డు భార్య వి. లక్ష్మీబాయి చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "విధి నిర్వహణలో సహచరులను కోల్పోవడం పోలీస్ కుటుంబానికి బాధాకరం. హెూంగార్డులు విరాళం ఇవ్వడం మానవతా విలువలకు నిదర్శనం. పోలీసులు కేవలం చట్టాన్ని కాపాడేవారు మాత్రమే కాదు, ఒకరికి ఒకరు అండగా నిలిచే కుటుంబం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం. పెద్దయ్య, ఆర్ఎస్ఐ శ్రీనివాసులు, ఏఆర్ఎస్ఐ బాలాజీ, జూనియర్ అసిస్టెంట్ జయకుమార్, బాధిత కుటుంబ సభ్యులు, హెూంగార్డులు పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్ట్ రూ. 4.70 లక్షల విలువైన ఆస్తులు రికవరీ

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్

**రాయచోటి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలానికి చెందిన ఇద్దరు యువకులు వరుస దొంగతనాలు చేస్తూ పోలీసులకు చిక్కారు. విలువైన ఆస్తులను పూర్తిగా రికవరీ చేయడం జరిగింది. ముద్దాయిల వివరాలు: 1- రెపన బాలాజీ (19 సంవత్సరాలు) తండ్రి: సుధాకర్ వృత్తి: విద్యార్థి చిరునామా: కమ్మరపల్లి గ్రామం, పడమటికోన పంచాయితీ, చిన్నమండెం మండలం2- మండెం సాయి కుమార్ (28 సంవత్సరాలు) తండ్రి: సిద్ధయ్య వృత్తి: నిరుద్యోగి చిరునామా: అయ్యగారిపల్లి గ్రామం, పడమటికోన పంచాయితీ, చిన్నమండెం మండలం. నేరాల వివరాలు: చిన్నమండెం 117/2025 ఖ/ం 331(4), 305(ఛ)తేదీ: 16/17-09-2025 రాత్రి, స్థలం: రామనాథపురం, చిన్నమండెం మండలం దొంగతనం చేసిన ఆస్తి: బంగారు చైను (18.100 గ్రా) నగదు రూ.12,000/- రికవరీ: పూర్తి ఆస్తి గా స్వాధీనం. రాయచోటి :514/2025 ఖ/ం 331(4), 305 తేదీ: 7/8-08-2025 రాత్రి, స్థలం: రాయచోటి టౌన్, ఎగువ అబ్బవరం దొంగతనం చేసిన ఆస్తి: రూ.2,18,000/- నగదు మొబైల్ ఫోన్ రికవరీ: రూ.1,80,000/- నగదు ం ఫోన్ స్వాధీనం. కొంత డబ్బు ఆన్‌లైన్ బెట్టింగులకు ఖర్చు పెట్టినట్లు విచారణలో వెల్లడైంది. చిన్నచౌక్ :320/2025 ఖ/ం 303(2) (మోటార్ సైకిల్ దొంగతనం) తేదీ: 18-09-2025 రాత్రి 9:30 స్థలం: కడప బస్ స్టాండ్ సమీపం, దొంగతనం చేసిన ఆస్తి: 125 స్కూటీ -9512), విలువ రూ.60,000/- రికవరీ: పూర్తిగా స్వాధీనం. పోలీస్ ఆపరేషన్: జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, రాయచోటి డిఎస్పీ యం.ఆర్ కృష్ణమోహన్, రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, పర్యవేక్షణలో, చిన్నమండెం ఎస్ఐ సుధాకర్ మరియు సిబ్బంది1707, ఎజ 237, ఎజ 176, 1547, 2818, 2016) 2025 సెప్టెంబర్ 25వ తేదీ ఉదయం 10 గంటలకు చిన్నమండెం మండలం, పడమటికోన పంచాయితీ, నడిగడ్డపల్లి క్రాస్ రోడ్ వద్ద ముద్దాయిలను అరెస్ట్ చేసి మొత్తం ఆస్తిని రికవరీ చేశారు.ముద్దాయిలను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ"ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. దొంగతనాల వంటి నేరాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువులో, జీవితంలో ముందుకు సాగాలి" అని ఎస్పీ గారు సూచించారు.



# ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభరాజా పసుపు వస్త్రధారణతో సభలో పాల్గొనడం ఆకర్షణ

**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం. విజయదశమి పర్వదినానికి ముందు జరిగే శారద నవరాత్రి ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. అమ్మవారి ప్రతిరూపానికి తగిన రంగులో దుస్తులు ధరించి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని మహిళా ప్రజాప్రతినిధులు నిర్ణయం తీసుకున్నారు.గురువారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకార దినోత్సవం కావడంతో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభరాజా పసుపు రంగు వస్త్రధారణతో సభలో పాల్గొని ఆకర్షణీయంగా నిలిచారు. సభ వాతావరణం పసుపు మయం కావడం ప్రత్యేక శోభను సంతరించుకుంది.ఈ సందర్భాన్ని మరింత విశిష్టం చేస్తూ, టి.డి. జనార్దన్ గారు రచించిన ప్రజాస్వామ్య పరిరక్షణోద్యమం సజీవ చరిత్ర పుస్తకాన్ని మహిళా ప్రజాప్రతినిధులకు అందజేశారు. 1984లో ఆగస్టు నెలలో తెలుగు దేశం పార్టీ ఎదుర్కొన్న 32 రోజుల రాజకీయ సంక్షోభంపై వెలువడిన ఈ గ్రంథం, ఎన్టీఆర్ గారి రాజకీయ ప్రయాణంలోని చారిత్రక ఘట్టాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.



# జవాన్ గోపి కృష్ణ అంత్యక్రియల్లో ఘన నివాళులు

**బాపట్ల సెప్టెంబర్ 25 హంస వాయిస్ జిల్లా ప్రతినిధి** జమ్మూ కాశ్మీర్‌లో వీరమరణం పొందిన హావిల్దార్ మద్దసాని గోపి కృష్ణ పార్థీవ దేహం గురువారం మధ్యాహ్నం స్వగ్రామం కంకటపాలెం చేరుకుంది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా కలిసి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఆర్మీ అధికారుల కోరిక మేరకు సూర్యలంక ఎయిర్ ఫోర్స్ అధికారులు సైనిక వందనాలు సమర్పించగా, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల రూరల్ సిఐ శ్రీనివాసరావు సమక్షంలో జిల్లా పోలీసులు సైనిక లాంఛనాలతో గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా, తాండ్ర సాంబశివరావులు జవాన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, భవిష్యత్తులో ప్రభుత్వం తరపున అందవలసిన సంక్షేమాలు సమయానుకూలంగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సెక్రటరీ షేక్ మోహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీటా సారధి, గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, రాయపూడి శ్రీనివాసరావు, వీరాస్వామి, సింగయ్య, డి. వెంకటేశ్వర్లు, వసంతరావు, పసుపులేటి ప్రసాద్, కొకి ధర్మారెడ్డి, సూర్యలంక ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ మనోజ్ కుమార్ సింగ్, జిల్లా సైనిక్ వెల్ఫేర్ సిబ్బంది, ఎయిర్ ఫోర్స్ సిబ్బంది, 23 ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# బాబోయ్? పందులు..బెంబేలెత్తుతున్న గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్ వీధి ప్రజలు

**జి.కొండూరు:(సెప్టెంబర్ 25,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరులో 7 వార్డ్ గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డు వీధి నందు, వాహనదారులు, రోగులు, ప్రజలు ఆ వీధిలో వెళ్లాలి.... అంటే పందులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఎక్కడ చూసినా పందుల స్వైర విహారంతో రోగాల బారిన పడుతున్నారు.ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు....ఇక్కడి 7 వార్డ్ వీధి లో పందులది ఇష్టారాజ్యం అయిపోయిందని,గుంపులు గుంపులుగా రోడ్లపై సంచరిస్తు, ఖాళీ స్థలంలో ఉంటున్నాయని,దీంతో చిన్నపిల్లలు రోడ్లపైకి రావాలంటేనే భయపడుతున్నారు.ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలను మురికి గుంతలుగా మార్చేస్తున్నాయి. ఇళ్లలోకి ప్రవేశించి ప్రజలను ఇబ్బందికి గురి చేస్తున్నాయి. గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి...వెళ్లే రోగులు రావాలన్న పందుల భయంతో రాలేకపోతున్నారు. పందుల సంచారంపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించవలసిందిగా 7వార్డ్ వీధి ప్రజలు కోరుతున్నారు.



## చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




**బాపట్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చీరాల రూరల్ (ఈపురుపాలెం) పోలీస్ స్టేషన్‌ను గురువారం జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, సిబ్బంది విధులు పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నాటు సారా, గంజాయి తయారీ, రవాణా, విక్రయంపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, చిన్నపిల్లలపై అసభ్య ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లో సహించమని స్పష్టం చేశారు.శక్తి టీమ్ ద్వారా విద్యాసంస్థల్లో, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ శేషగిరిరావు, ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ముద్దినేని వడ్డెపల్లె కు చెందిన వీర్ల రాజుకు శ్రీకాంత్ రెడ్డి నివాళి



**రాయచోటి సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** సంబేపల్లె మండలం నారాయణ రెడ్డిగారిపల్లె గ్రామం ముద్దినేనివడ్డెపల్లె కు చెందిన గ్రామ పంచాయితీ వార్డు సభ్యుడు వీర్ల పెద్ద రమణయ్య కుమారుడు రాజు (28) గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు.స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గురువారం మధ్యాహ్నం ముద్దినేనివడ్డెపల్లెలో వీర్ల రాజు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంభ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.వారి కుటుంభానికి తోడుగా వుంటామన్నారు.డిసిసిబి మాజీ డైరెక్టర్ సేర్ వెంకట్రామి రెడ్డి, నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, బిసి నాయకుడు శివశంకర్ యాదవ్,శ్రీనివాసులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి కార్యకర్త వీర్ల రాజు మృతికి సంతాపం తెలిపిన


### రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

**మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరపున రూ.10,000/బి తక్షణ సాయం అందించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**



**సంబేపల్లి సెప్టెంబర్ ప్రజా జ్యోతి** సంబేపల్లి మండలం,నారాయణరెడ్డి గారిపల్లి గ్రామం, ముదినేని వడ్డేపల్లి కు చెందిన టిడిపి కార్యకర్త వీర్ల రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రడ్డి గురువారం మధ్యాహ్నం రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు వీర్ల రాజు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అతని ముద్దు పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున అండగా ఉంటామని వారికి భరోసానిచ్చారు.

## మెగా డీఎస్సీ నియామకాలపై బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు హర్షం




**బాపట్ల సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎన్నికల హామీ ప్రకారం మెగా డీఎస్సీని 150 రోజుల్లో విజయవంతంగా పూర్తి చేసి, 15,941 మందికి నియామకపత్రాలు అందించిన సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ధన్యవాదాలు తెలిపారు.అమరావతి వద్ద జరిగిన నియామక పత్రాల పంపిణీ సభలో పాల్గొన్న ఆయన, బాపట్ల నియోజకవర్గ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, విద్యా రంగానికి బలం చేకూర్చే ఈ నిర్ణయం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే అభినందించారు.



# రష్మికకు కొత్త సవాల్.. పోరాడాల్సిందే!

**ఆమె ముందుంది పెద్ద సవాల్...యాక్షన్ డైరెక్టర్**

జర్మనీలో జన్మించిన వియత్నామీస్ మూలాలున్న యాక్షన్ డైరెక్టర్ ఆండీ లాంగ్ న్గుయెన్ ఆయన కుంగ్ ఫూ వారియర్ (2017) యాక్సిడెంట్ మ్యాన్: హిట్‌మ్యాన్ హాలిడే (2022) వంటి హాలీవుడ్ చిత్రాల నుంచి శివాయ్ (2016), సనక్ (2021) వంటి బాలీవుడ్ చిత్రాల దాకా పనిచేశాడు. ఇటీవల తెలుగు పౌరాణిక సైన్స్ ఫిక్షన్ కల్కి 2898 ఎడి కి పని చేయడం ద్వారా స్టంట్స్ కొరియోగ్రఫీలో అంతర్జాతీయ కెరీర్‌ను అందుకున్న టాప్ యాక్షన్ డైరెక్టర్‌గా నిలిచారు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడాడు. "జర్మనీ లో డబ్ చేయబడిన భారతీయ చిత్రాలను చూస్తున్న టీనేజర్‌గా, అమితాబ్ బచ్చన్‌ను డైరెక్ట్ చేస్తానని ఎప్పుడూ ఊహించలేదు. ఆయన వయస్సు గురించి తొలుత నాకు ఆందోళన ఉండేది అయితే షూటింగ్ సమయంలో ఆయన తన వయస్సులో సగం మంది కంటే చురుకుగా కదిలారు" అంటూ ఆయన చెప్పాడు. " దేవుళ్ళు, అమరులు, దిగ్గజాలు, రోబోలు అంతరిక్ష నౌకలతో నా మొదటి పౌరాణిక సైన్స్ ఫిక్షన్ యాక్షన్ చిత్రం అది. సవాలుగాగానూ, అద్భుతంగా కూడా ఉంది, "అని ఆయన గుర్తుచేసుకున్నాడు. నాగ్ అశ్విన్ తో కలిసి పనిచేయడం గురించి మాట్లాడుతూ 'స్టోరీబోర్డులు లేదా రిఫరెన్స్‌లపై ఆధారపడకుండా నాగ్ తన టీమ్‌ని నడిపించే విధానం సూపర్. తక్కువ సూచనలతోనే అందరి దృష్టి తన వైపు మళ్ళించగలిగాడు. అది చాలా ఆకట్టుకుంది." అని చెప్పాడు ఆండీ.

తెలుగు సినిమాలో లాంగ్ తదుపరి అతి పెద్ద ప్రాజెక్ట్ మైసా ఇందులో నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటిస్తోంది. అది కూడా తొలిసారిగా ఆమె ఒక యాక్షన్ క్వీన్‌గా మారనుంది. ఈ విషయంపై ఆండీ మాట్లాడుతూ "రష్మికతో అంతకు ముందుగానే పనిచేయాల్సి ఉండింది. ఆమెతో పనిచేయడం పట్ల నేను సంతోషంగా అంతకు మించి ఆసక్తిగా ఉన్నాను. రష్మిక చాలా చురుకైన యువతి.. అయితే నేను డైరెక్ట్ చేయబోయే పాత్ర కోసం తనను తాను మరింత సాన బెట్టుకోవాల్సిన అవసరం ఉంది. చాలా కఠినమైన శారీరక స్టంట్ శిక్షణ పొందవలసి ఉంటుంది, ఇది ఆమెకు పూర్తిగా కొత్త అనుభవం సరికొత్త సవాల్ కూడా "అని అంటున్నాడాయన.


ఆండీకి, ఫైట్ కొరియోగ్రఫీ అంటే శారీరక కదలికలు గురించి మాత్రమే కాదు %-% ఇది కథ చెప్పడం కూడా. 'కథకు ఉపయోగపడే విధంగా పాత్రను మరొక స్థాయికి తీసుకెళ్లే విధంగా యాక్షన్‌ను రూపొందించడాన్ని ఇష్టపడతాను. ఏ నైపుణ్యాలు అర్థవంతంగా ఉంటాయో, వారు ఎందుకు పోరాటంలోకి ప్రవేశిస్తారో వారి లక్ష్యం ఏమిటో తెలుసుకోవడం కోసం స్క్రిప్ట్ , పాత్రలను అధ్యయనం చేయడం చాలా ముఖ్యం" అని వివరించాడు. అతను యాక్షన్ ను కథనం నుంచివిడదీయలేని భాగంగా వర్ణించాడు. 'యాక్షన్ అనేది సంభాషణ కు మరొక రూపం అది ప్రతి ఇతర సన్నివేశంతో సంపూర్ణంగా మిళితం కావాలి. పోరాటం వెనుక ఉన్న భావోద్వేగం కొరియోగ్రఫీ లాగే ముఖ్యమైనది అంటున్న ఆయన 'హైదరాబాద్ భారతదేశంలో తన మొదటి గమ్యస్థానంగా తనపై శాశ్వత ముద్ర వేసిందనీ, ఇక్కడి వంటకాలు మరపురానివని చెప్పాడు, గోల్కొండ కోట యాక్షన్%-%సాహసం కోసం వేచి ఉన్న రెడీమేడ్ మూవీ సెట్ లాగా తనకు అనిపిస్తుంది.' అంటూ వర్ణించాడు.

# అరుదైన గౌరవం దక్కించుకున్న నేచురల్ బ్యూటీ



నేచురల్ బ్యూటీ సాయి పల్లవికి మరో అరుదైన గౌరవం దక్కింది. తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. తమిళనాడులోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ఈ అవార్డును 2021, 2022, 2023 సంవత్సారాలకు కలిపి మొత్తం 90 మందికి ఈ అవార్డులను ప్రకటించింది. ఇందులో 2021వ సంవత్సరానికి గాను సాయి పల్లవితో పాటు దర్శకుడు అండ్ నటుడు ఎస్‌జే సూర్య అవార్డును సొంతం చేసుకున్నారు. 2023వ సంవత్సరానికి గాను మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్.. అలాగే జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె ఏసుదాస్‌కు, ఎంఎస్ సుబ్బలక్ష్మికి ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ఇక వీరితో పాటుగా.. దర్శకుడు లింగుసామి, నటుడు విక్రమ్ ప్రభు, మణికందన్ వంటి ప్రముఖులు కూడా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. సాహిత్యం, సంగీతం, నాటకం, సినిమా వంటి వివిధ కళా రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి తమిళనాడు ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందిస్తుంది. త్వరలోనే తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# 'థామ' నుంచి బిగ్ అప్డేట్..



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రజెంట్ భాషతో సంబంధం లేకుండా వరుస సినిమాలు అనౌన్స్ చేస్తుంది. ఈ హీరోయిన్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్టులలో 'థామ' (హిందీ) ఒకటి. మాడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో నాల్గవ భాగంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన టీజర్.. 'ఒక ప్రేమకథ.. ఇంతకు ముందుకు చూసిన దానికంటే క్రూరంగా, ప్రాణాంతకంగా ఉంటుంది' అంటూ వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక దీపావళికి ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్న ఈ చిత్రం నుంచి తాజాగా మరో అప్డేట్ వచ్చింది. 'థామ' సినిమా ట్రైలర్ సెప్టెంబర్ 26న రాబోతున్నట్లు బాలీవుడ్ మీడియా నుంచి వార్తలు వైరల్ అవుతున్నాయి. దీంతో.. అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కోసం ఈగర్‌గా వెయిటింగ్ అంటున్నారు నెటిజన్లు. కాగా.. 2018లో 'స్త్రీ' గా స్టార్ట్ అయిన ఈ హారర్ కామెడీ యూనివర్స్‌లో 2022లో భేడియా, 2024లో స్త్రీ-2, ఇప్పుడు నాల్గొవ భాగంగా 'థామ'గా రాబోతుండగా.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.




# శ్రద్ధా శ్రీనాథ్ వెబ్ సీరిస్ స్ట్రీమింగ్.. ట్రైలర్ చూశారా?

కాశ్మీర్ బ్యూటీ శ్రద్ధా శ్రీనాథ్ నటించిన వెబ్ సీరిస్ 'ది గేమ్ : యు నెవర్ ప్లే అలోన్' విడుదలకు సిద్ధమైంది. అక్టోబర్ 2న ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు సెల్వా తెరకెక్కించిన ఈ వెబ్ సీరిస్‌ను అప్లాజ్ ఎంటర్ టైన్ మెంట్స్ తెరకెక్కిస్తుంది. ఇందులో సంతోష్ ప్రతాప్, చాందినీ, శ్యామ హరిణి, హేమా, బాల హాసన్, ధీరజ్ తదితరులు నటించారు. 'ది గేమ్ : యు నెవర్ ప్లే అలోన్' అనే వెబ్ సిరీస్‌ను తమిళ్‌లో నెట్‌ఫ్లిక్స్ విడుదల చేస్తున్న మొదటిది కావడం విశేషం. ఇందులో డిజిటల్ యుగం రియాలిటీలతో పాటు ప్రజల కోరికలు వారి బలం, బలహీనత, నిజం, అబద్ధం వంటి అంశాల్లో ఉండే చిన్న తేడాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. ఈ వెబ్ సిరీస్ తెలుగు వర్షన్ కూడా విడుదల కావచ్చని తెలుస్తోంది.



# కృతి శెట్టికే ఎందుకిలా జరుగుతోంది

ఉప్పెన రూపంలో డెబ్యూతోనే సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ చూసిన హీరోయిన్ కృతి శెట్టికి ఆ తర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజుతో డీసెంట్ హిట్లు దక్కేసరికి అమ్మడికి టాలీవుడ్ లో తిరుగులేదని అందరూ అనుకున్నారు. కానీ తర్వాత మొత్తం రివర్స్ అయ్యింది. ఒకటి రెండు కాదు ఏకంగా అయిదు ఫ్లాపులు ఆమె కెరీర్ మీద తీవ్ర ప్రభావం చూపించాయి. మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, వారియర్, కస్టడీ, మనమే ఒకదాన్ని మించి మరొకటి ఆయా హీరోల కెరీర్ లోనే బెస్ట్ డిజాస్టర్స్ అయ్యాయి. మలయాళంలో చేసిన ఏఆర్ఎం ఒకటే కొంచెం ఊరట కలిగించింది. ఇదంతా ఇప్పటిదాకా జరిగిన గతం. అదేంటో కానీ కృతి శెట్టికో విచిత్రమైన సమస్య వచ్చింది. ప్రస్తుతం తను తమిళంలో మూడు సినిమాల్లో ఉంది.

# 'ఓజీ' సినిమా రివ్యూ.. పవన్‌కల్యాణ్ గ్యాంగ్‌స్టర్ డ్రామా ఎలా ఉందంటే?




**సినిమా: ఓజీ**
**తారాగణం: పవన్‌కల్యాణ్, మాళవిక అరుళ్ మోహన్, ఇమ్రాన్ హష్మీ, ప్రకాశ్‌రాజ్..**
**దర్శకత్వం: సుజిత్**
**సంగీతం: తమన్**
**నిర్మాత: డీవీవీ దానయ్య**

విడుదలకు ముందే అంతులేనంత క్రేజ్‌ను సంపాదించుకున్న సినిమా పవన్‌కల్యాణ్ 'ఓజీ'. ఈ సినిమా విడుదల కోసం అభిమానులంతా ఆతృతగా ఎదురు చూశారు. ఎట్టకేలకు వారి ఎదురుచూపులకు తెరదించుతూ గురువారం 'ఓజీ' విడుదలైంది. ఒకరోజు ముందుగానే ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్ షోలతో 'ఓజీ' హంగామా మొదలైంది. అంచనా ప్రకారం కేవలం ప్రీమియర్స్‌తోనే ఈ సినిమా వందకోట్ల వసూళ్లను రాబట్టినట్టు తెలుస్తున్నది. మరి గురువారం నుంచి అసలు షోలు మొదలయ్యాయి. మరి అభిమానులకు నచ్చేలా 'ఓజీ' ఉన్నదా? ఈసారి పవన్‌కల్యాణ్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారా? ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకునే ముందు కథేంటో చూద్దాం.

**కథ**

1990ల్లో ముంబైలో జరిగే కథ ఇది. ముంబైలోని ఓ షిప్ యార్డ్‌కు ఓ కంటేనర్ వచ్చి చేరుతుంది. ఆ షిప్ యార్డ్ అధినేత సత్యా దాదా (ప్రకాశ్‌రాజ్). సమాజం గురించి ఆలోచించే మంచి మనిషి. తన షిప్ యార్డ్‌లో వచ్చిన ఆగిన కంటేనర్ నిండా ప్రమాదకరమైన ఆర్డీఎక్స్ ఉన్న విషయాన్ని తెలుసుకున్న సత్యాదాదా అది విద్రోహుల చేతికి చిక్కితే దేశానికే ప్రమాదమని భావించి, దాన్ని ఎవరికీ తెలీకుండా దాచేస్తాడు. ఆ కంటేనర్ ఓమీ (ఇమ్రాన్ హష్మీ) అనే గ్యాంగ్‌స్టర్‌ది. తన కంటేనర్ కోసం ఓమీ వెతుక్కుంటూ ముంబై వస్తాడు. అది సత్యాదాదా పోర్టులో ఉందని తెలిసి, దాదా మనుషులందర్నీ వెంటాడతాడు. పదిమందిని బతికించేందుకు సత్యాదాదా నిర్మించిన ఈ సామ్రాజ్యం ఇప్పుడు గ్యాంగ్‌స్టర్ ఓమీ కారణంగా సర్వనాశనం అయ్యేలా ఉంది. ఇప్పుడు ఈ ప్రమాదం నుంచి ఒక్కడే రక్షించగలడు. అతడే.. 'ఓజీ' అని అందరితో పిలవబడే ఓజెస్ గంభీర(పవన్‌కల్యాణ్). తను ముంబై వదిలి 15ఏండ్లయింది. ఇప్పుడు తిరిగి రావాల్సిన పరిస్థితులు ముంబైలో ఉత్పన్నమయ్యాయి. అసలు ఈ ఓజెస్ గంభీర ఎవరు? తను ముంబై వదిలి ఎందుకు వెళ్లిపోయాడు? మళ్లీ ఎలా తిరిగొచ్చాడు? అసలు ఈ ఓజీ పుట్టుపూర్వోత్తరాలేంటి? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.

**విశ్లేషణ**

వెళ్లేంతవరకే ఇది పవన్‌కల్యాణ్ సినిమా. థియేటర్‌లో కూర్చున్నాక ఇది పూర్తిగా దర్శకుడు సుజిత్ సినిమా. ఒక సూపర్‌స్టార్‌కి ఎలాంటి ఎలివేషన్స్ ఉంటే అభిమానులు పండుగ చేసుకుంటారో.. అలాంటి ఎలివేషన్స్‌తో అసలు సిసలైన ఫ్యాన్ మూవీ తీశాడు సుజీత్. తను స్వతహాగా పవన్‌కల్యాణ్ అభిమాని. ఒక అభిమాని తన అభిమాన నటుడ్ని డైరెక్ట్ చేస్తే ఎలా ఉంటుందో 'ఓజీ' చూస్తే తెలుస్తుంది. ఇది నిజానికి రొటీన్ కథే. కానీ ఆ కథను తనదైన శైలిలో, అద్భుతమైన ఎలివేషన్లతో కొత్తగా మార్చేశాడు సుజీత్. ఓ న్యూ సినేరియా తెరపై కనిపించింది. ఈ సినిమా ప్రారంభమైన 24 నిమిషాలు పవన్‌కల్యాణ్ కనిపించరు. కానీ ఉన్నట్టే అనిపిస్తుంది. అది సుజిత్ మ్యాజిక్. పవర్‌స్టార్‌ని ఎప్పుడెప్పుడు చూస్తామా? అనే ఉద్వేగానికి ఫ్యాన్స్‌ని గురిచేశాడు. ఇక పవన్ ఇంట్రడక్షన్‌ని సుజిత్ చూపించిన తీరు, తమన్ ఆర్‌ఆర్ అభిమానులు పండుగ చేసుకునేలా ఉంది. ఇక ఎంట్రీ అయ్యాక.. ఒక్క క్షణం కూడా సినిమా ఆగలేదు. పరుగులుపెట్టించాడు. ఈ సినిమాలో పవన్ కనిపించే ప్రతి ఫ్రేమూ అభిమానులకు నచ్చుతుంది. తుపాకుల శబ్దాలతో సినిమాను మోతమోగించినా.. కణ్మని ఎపిసోడ్‌తో కాస్త రిలీఫ్ ఇచ్చాడు సుజిత్. కథానాయిక కణ్మని పాత్రలో ప్రియాంక అరుళ్ మోహన్ ఒదిగిపోయింది. తెరపై దీపంలా ఉంది ప్రియాంక. పవన్, ప్రియాంక మధ్య సాగే సన్నివేశాలు హృద్యంగా ఉంటాయి. ఇక సెకండాఫ్‌లో పోలీస్ స్టేషన్ ఎపిసోడ్ సినిమాకే హైలెట్. ఆ సీన్‌కోసం అభిమానులు మళ్లీ మళ్లీ సినిమా చూస్తారు. కాకపోతే సినిమాలో హింస మాత్రం తీవ్రంగా ఉంది. అలాగే కథనం అక్కడక్కడ కాస్త కన్ఫ్యూజ్ చేస్తుంది. మొత్తంగా ఫస్ట్‌హాఫ్ అదిరిపోయింది. సెకండాఫ్ మాత్రం కాస్త గాడి తప్పింది. అయితే.. చివరి 30 నిమిషాలు మళ్లీ ట్రాకెక్కింది.

**నటీనటులు**

పవన్‌కల్యాణ్ నట విశ్వరూపం ఈ సినిమా. దర్శకుడు సుజిత్‌కి పూర్తిగా సెరండర్ అయిపోయి నటించారాయన. దానికి తగ్గట్టు ట్కస్టైల్‌గా, అందంగా కనిపించారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ సీన్లో అయితే.. ఫుల్ ఎనర్జీతో నటించారు. ఆయన మార్షల్ ఆర్ట్స్ కూడా సినిమాకు బాగా ఉపయోగపడింది. గ్యాంగ్‌స్టర్‌గా, యోధుడిగా, ప్రేమికుడిగా, తండ్రిగా.. ఇలా భిన్న పార్శ్వాలు ఇందులో పవన్‌కల్యాణ్‌లో చూడొచ్చు. ఉన్నంతలో ప్రియాంక కూడా బాగా చేసింది. ప్రకాశ్‌రాజ్ ఎప్పటిలాగే తన పాత్రకు పూర్తి న్యాయం చేశారు. ఇమ్రాన్ హష్మీ విలనిజం అంత గొప్పగా అనిపించదు. పవన్ ముందు తను తేలిపోయాడు. అర్జున్ దాస్ పాత్ర కూడా బావుంది.

**సాంకేతికంగా**

ఈ సినిమాకు నిజమైన హీరోలు సుజిత్, తమన్. నిజంగా వీరిద్దరు చలరేగిపోయారు. తమన్ అద్భుతమైన ఆర్‌ఆర్ ఈ సినిమాను నెక్స్ట్ లెవల్లో నిలబెట్టింది. అతను అలా ఇవ్వగలిగాడంటే.. దానికి కారణం సుజిత్ ఇచ్చిన అవుట్‌పుట్. అలా ఇద్దరూ పోటీపడి సినిమాను నిలబెట్టారు. కెమెరా వర్క్ అయితే చాలా బావుంది. ఎడిటింగ్ కూడా బావుంది. డైలాగులు కేజీఎఫ్‌ని గుర్తు చేసేలా ఉన్నాయి. మొత్తంగా మాస్ సినిమాలు ఇష్టపడేవాళ్లకు 'ఓజీ' బాగా నచ్చుతుంది. ముఖ్యంగా అభిమానులకైతే విందుభోజనమే.

బలాలు
పవన్‌కల్యాణ్ నటన, తమన్ ఆర్‌ఆర్, కథనం, సుజిత్ ట్కస్టైలిష్ మేకింగ్..

బలహీనతలు
కథ, సెకండాఫ్, హింస ఎక్కువ అవ్వడం

**రేటింగ్ 3.5/5**

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com